నేడు ఎంతోమంది అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. రయ్యి రయ్యిమంటూ దూసుకుపోతే ఆ మజానే వేరనుకుంటూ మృత్యువు పాలవుతున్నారు. ఇత రుల చావులకు కారణమవుతున్నారు. ఈ అతివేగం వల్ల అవ యవాలు కోల్పోయిఅవిటివాళ్లుగా మారుతున్నారు. అన్నింటి కంటే ప్రాణం ముఖ్యమని తెలుసుకొని స్వీయ నియంత్రణ అల వర్చుకుని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

–ఎన్. కృష్ణ, హైదరాబాద్

### అధికారం కోసమే అవినీతిప్రచారం

ప్రజారంజకంగా పాలన చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటుంటే చాలు ఆ పార్టీ నాయకులపై బిజెపి నాయకులు విషం కక్కడం మొదలుపెడతారు. అవినీతిపరులని దూషిస్తూ ప్రజల దృష్టిలో వారిని విలన్లుగా చూసే ప్రయత్నం చేస్తారు. 2014లో కాంగ్రెస్ నుంచి మొదలైన వారి ఈ అవినీతి ప్రచారం క్రమక్రమంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలవైపుకి మళ్లింది. ఆప్, శివసేన, ఎన్.సి.పి. తాజాగా టి.ఆర్.ఎస్ ఈ పార్టీల్లో బిజెపికి దుర్మార్గపు ప్రచారానికి బలైన నాయకులు ఎందరో ఉన్నారు. ఒకవేళ తమ ప్రచారం విఫలమైతే ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొట్టే ప్రయత్నాలను బిజెపి తప్పకుండా చేస్తుంది. ఎమ్మెల్యేలలో బేరసారాలు సాగిస్తుంది. వారిని కోట్ల రూపాలతో కొనుక్కుంటుంది. ఇలాంటి నిష్కృష్టపు పనులకు స్వస్తి పలకాలి. తప్పుడు ప్రచారాలను చేయవద్దు.

–ఎం.శ్రీనివాస్, హైదరాబాద్


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా భద్రత కాగితాల్లోనేనా?

**అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాల లు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవ ర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది. చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవు తుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది.**

ఈదర శ్రీనివాసరెడ్డి

ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ పాలకులు పరిపాలించే రోజులలో ఏ చిన్న తప్పు జరిగినా సమాజంలోని ప్రజలందరూ స్పందించి ఏకతాటిపై నిలిచిఎదురొడ్డి పోరాడేవాళ్లు. అటువంటి పోరాటస్ఫూర్తి వల్లే మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడం సాధ్యమైంది. కానీ స్వాతంత్ర్యం సముపార్జన తరువాత రానురాను భారతీయ సమాజంలో అవినీతి,అక్రమాలు, అన్యాయాలను ఎదిరించే స్ఫూర్తి కొరవడుతూ వచ్చిందనే చెప్పాలి. ఇంకా చెప్పాలంటే మన భారతీయ సమాజం నెమ్మదిగా అవినీతి అక్రమాలు, అన్యాయాల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ వాటిని అంగీకరించడానికి అలవాటుపడ్డాడేమో అనిపిస్తుంది. ఇప్పటికే మన ప్రజలు సమాజంలో జరిగేఅవినీతిని అంగీకరించడం నేర్చుకున్నారు. లంచం అడిగేవాళ్లకన్నాలంచం ఇచ్చేవాళ్లే నేడు సమాజంలో ఎక్కువయ్యారు. ఒకప్పుడు అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకుడినికాని, అధికారిని కాని వెలివేసినట్లు చూసేవాళ్లు. కానీ నేడు అటువంటివారే సమాజంలో ఆదర్శ పురుషులుగా వెలుగొందుతున్నారు అంటే ప్రజల ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులు వస్తున్నాయో అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడు క్రమేణా మహిళలపట్ల జరిగే దారుణమైన లైంగికదాడులను కూడా సమాజం అంగీకరిస్తూ రావటం చూస్తూ ఉంటే అసలు మన నాగరిక ప్రపంచంలో ఉన్నామా అనిపిస్తోంది. ప్రతిరోజు మనదేశంలో ఎక్కడో ఒక దగ్గర మహిళలపై లైంగిక దాడులు జరిగిన వార్తలు పత్రికల్లో మనకు కనబడటమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఒకప్పుడు దేశంలోని మహిళా సమాజాలు, కమిషన్లు కూడా దేశంలో ఏ మూలనైనా మహిళలపై ఏ చిన్న లైంగికదాడి జరిగినా విపరీతంగా స్పందించేవి. కానీ రానురాను వాటిస్పందన కూడా నేడు అంతంత మాత్రంగానే ఉంటుంది. నిజానికి వాళ్లని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ప్రతిరోజు దేశంలో ఏదోఒక మూల మహిళలపై లైంగిక దాడి జరుగుతూఉంటే వారు మాత్రంఎన్నాళ్లని గొంతు చించుకుంటారు. అరచి అరచి వాళ్ల గొంతులు నొప్పి పుడుతున్నాయే తప్ప మృగాలతో నిండిన ఈ పురుషాధిక్యత సమాజంలో మాత్రం ఏ మార్పు రావడంలేదు. మహిళలు ఎంతపెద్ద చదువులు చదువుకున్నా ఎంతపెద్ద ఉద్యోగం చేస్తున్నా, తలవంచుకుని తాళి కట్టించుకోమని చెబుతున్న పురుషాధిక్యతతో నిండిన భారతీయ సమాజానికి వారిపై జరుగుతున్న లైంగిక దాడులు పెద్ద నేరాలుగా అనిపించకపోవచ్చు. పైపెచ్చు ఇటువంటి దాడులు జరిగినప్పుడు పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని తప్పంతా మహిళలదేనని వాదించే మగవాళ్ల కన్నా ఆడవాళ్లే మనదేశంలో ఎక్కువ. దీనికి కొంత కారణం మన సంస్కృతి సాంప్రదాయాలలో మహిళలకు ఇచ్చిన స్థానం కావచ్చు. మరికొంత కారణం నేడు మీడియాలో సామాజిక మాధ్యమాల్లో మహిళలను ఒక వ్యాపార వస్తువుగా పరిగణించి అసభ్యంగా, అభ్యంతరకరంగా చిత్రీకరించడంకావచ్చు. నేడు చలనచిత్రాల దగ్గర నుండి సామాజిక మాధ్యమాల వరకు అత్యంత పాశవికంగా మహిళలపై జరుగుతున్ననేరాల పట్లనోరు విప్పేవారు లేకపోగా అటువంటి నేరాలు మహిళలు చేసుకున్న పాపాలుగా లేదాదేవుని శాపాలుగా, ఇంకా చెప్పాలంటే వారి ప్రవర్తనకు సమాజం విధించిన శిక్షగా భావించడం నేటి పురుషాధిక్యత సమాజం భావదరిద్రానికి నిదర్శనం. ఎప్పుడైతే ఆడది అర్ధరాత్రి కూడా ఎటువంటి భయంలేకుండా తిరగగలుగుతుందో అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లని, ఒక మహానుభావుడు ఉటంకిస్తే, అసలు అర్ధరాత్రి ఆడది తిరగాల్సిన అవసరం ఏమిటని విమర్శించే మహాపురుషులు ఉన్న సమాజం మనది. ఇటువంటి సంస్కృతితో నిండిన మన సమాజంలో తనపై జరుగుతున్న వేధింపులు వెక్కిరింపులపట్ల ధిక్కారస్వరం వినిపించడం కూడా నేరంగానే పరిగణించబడుతుంది. తన ప్రమేయం లేకపోయినా కూడా తనపై జరుగుతున్న దాడులను ఎదిరించలేకపోగా, ఆ దాడివల్ల ఏర్పడ్డ కళంకాన్ని జీవితాంతంమోస్తూ భరించాల్సి న దుస్థితినేడు నెలకొన్నది. ఒకప్పుడు అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న వేధింపులుగాని లైంగికదాడులు గాని కేవలం అపరిచితుల చేత, ఏ అర్ధరాత్రి అపరాత్రో, ఏ మారుమూల నిర్జన



ప్రాంతంలోనో జరిగేవి. కానీ నేడు పట్టపగలు, సభ్యసమాజం నడుమ పక్కింటిలో, నట్టింటిలో, నడిరోడ్డుపై, బంధువుల చేత, స్నేహితుల చేత, పక్కింటివాళ్లవల్ల లైంగిక దాడులకు గురికావటం అత్యంత దురదృష్టకరం. జాతీయ నేర పరిశోధనల నివేదిక 2019 ప్రకారం 94 శాతం అత్యాచార సంఘటనలలో నిందితులందరూ బాధితులకు తెలిసినవాళ్లే. ఈ నిందితులందరూ ఇటువంటి నేరాలకు పాల్పడడానికి వారు పెరిగిన వాతావరణం మహిళల పట్ల వాళ్ల ఆలోచన విధానమే ముఖ్యకారణం. ఒక నిర్భయ కావచ్చు లేదా బిల్కిస్ బానో కావచ్చు. లేదా దిశా కావచ్చు. వీరందరి మీద జరిగిన అత్యాచారాలను చూసి మహిళా లోకం దిగ్భ్రాంతిచెందింది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈ దేశంలో మహిళలకు భద్రత లేదు. వారి ఆక్రందనలకు ప్రతిస్పందించే ప్రభుత్వం లేదు. వారి ఫిర్యాదులను పట్టించుకునే అధికారులు లేరు అని మనదేశంలోని ప్రతి మహిళ గట్టిగా నమ్ముతోంది. ప్రతిరోజు దేశంలో ఏదో ఒకమూల ముక్కుపచ్చలారని బాలికలమీద జరుగుతున్న అత్యాచారాల గురించి పత్రికల్లో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయి. ఐదేళ్ల బాలిక నుండి 80ఏళ్ల ముసలమ్మ వరకు మృగాలబారిన పడి బలైపోతున్నారు. ఏదన్నా ఒక అత్యాచార ఘటనలేక లైంగిక దాడో జరిగినప్పుడు, దాన్ని రాజకీయ కోణంలోనుంచో లేక మత కోణంలో నుంచో మాత్రమే చూసి వివాదాలు రేపుతున్నారు తప్ప మూలాలపై మాత్రం దృష్టిసారించడం లేదు. ఉదాహరణకు ఇటీవల ప్రేమోన్మాదుల పగప్రతీకారాలకు బలవుతున్న యువతులను ఎక్కువగా చూస్తున్నాం. సంఘటన జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వటంతో తమ బాధ్యత తీరిపోతుందని అనుకుంటున్నారు కానీ, యువతీ యువకుల్లో ఇటువంటి సంఘటనల పట్ల అవగాహనకార్యక్రమాలు నిర్వహించడానికి ఇటు ప్రభుత్వాలు కానీ, అటు ప్రజాసంఘాలుగాని ముందుకు రాకపోవడం దురదృష్టకరం. 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో మీద జరిగిన దాడి విషయం తీసుకుంటే ఆమెపై దాడి జరగడానికి ముఖ్య కారణం 2019లో వచ్చిన పౌరసత్వచట్టానికి వ్యతిరేకంగా పోరాడటమే. ఆమెపై లైంగిక దాడిజరిగినప్పుడు ఆమె ఐదునెలలగర్భవతి. ఆమె మూడు సంవత్సరాల ముక్కుపచ్చలారని కుమారుని సైతం హత్య చేయడమేకాకుండా ఆమె కుటుంబానికి చెందిన 14మందిని హతమార్చారు అల్లరిమూక. ఈ సంఘటనతో ప్రమేయంఉన్న 11 మందిని కోర్టు నేరస్తులుగా గుర్తించి వారికి యావజీవ జైలు శిక్ష విధించడం జరిగింది. అయితే ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితాలో ఈ 11 మంది కూడా ఉండటం మహిళా లోకంలో అలజడిని రాజేసింది. అంటే ఒక మహిళ తనపై అత్యాచారం చేసిన వాళ్లను రోజూ తన కళ్ల ముందే కదలాడుతూ ఉండటం చూస్తూ అనుక్షణం తనకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేసుకుని కుమిలిపోవాల్సిందేనా? స్త్రీకిఅత్యంత గౌరవ స్థానానిచ్చి దేవతగా పూజించే మనదేశపు నాగరికత ఇదేనా అని మహిళాలోకం ప్రశ్నిస్తోంది. ఇటువంటి సంఘటనను కేవలం మతపరంగా ఆలోచించడం భావ్యంకాదు. ఇవి హిందూ ముస్లింల మతాల మధ్య జరిగే ఆధిపత్య ధోరణి కాదు. ఆడమగ మధ్య జరిగే అస్తిత్వపు పోరాటం అని గుర్తుంచుకోవాలి. లైంగికదాడి గురైన మహిళ జీవితాంతం ఆ కలంకాని మోస్తూ మానసికంగా కుమిలిపోతూ సమాజం ముందు ఒక నేరస్తురాలి లాగా బతకాల్సి రావడం దురదృష్టం అయితే, ఇటువంటి సంఘటన జరిగినప్పుడు తనమీద మృగాలు లాగాపడి తమ శీలాన్నిశరీరాన్ని దోచుకున్న నేరస్తులు తమకళ్లముందే తిరుగుతూఉంటే వారి మానసికఆరోగ్యం ఏమవుతుందో ఒక్కసారి ఎవరన్నా ఆలోచించారా? ఈ సంఘటన పునరావృతం కాకుండాఉండాలి అంటే మార్పు మన ఇళ్లలో నుండే రావాలి. తల్లిదండ్రులు పిల్లల్ని పెంచేటప్పుడు ఆడపిల్లలు కూడా మగపిల్లలతో సమానంగా పెంచినప్పుడే ఇది సాధ్యమవుతుంది. అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాలలు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది. చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవుతుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది. ●

# పెరుగుతున్న ఆకలి కేకలను అధిగమించలేమా?

కె. ఎల్లారెడ్డి

సోమాలియా ఈశాన్య ఆఫ్రికాలో హిందూ మహా సముద్రతీరంలో ఉన్న దేశం. 1960 జులై 1న సోమాలియా ఏర్పడింది. సోమాలియా వ్యవసాయిక దేశం. ప్రధాన ఎగుమతులు పశువులు, అరటిపండ్లు, తోళ్లు ప్రధానమైనవి. దిగుమతులలో వినియోగవస్తువులు, యంత్రసామాగ్రి మొదలైనవి. రాజధాని మొగాడిషూ. ఈ దేశంలో ముందు నుంచి ఆకలిచావులు ఉండటం ఆశ్చర్యం వ్యవసాయానికితగిన వాతావరణం ఉండటం లేదు. సరైన కాలంలో పంట దిగుబడి వచ్చే సమయానికి కరవు రావడం ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా సోమాలియాలోనే ఎక్కువ. భారత్ నుంచి గోధుమలు సోమాలియాకు చేరడం కొంత ఊరట. ఇటీవల కరవు, ఆకలి చావులు ఎక్కువగా ఉన్న దేశాలలో సోమాలియా ఒకటి. పిల్లలు, పెద్దలు బక్కపలచగా, డొక్కలు కనపడుతున్నట్లుగా, అస్థిపంజరం వలే వారి ఆకారాలు ఉంటున్నాయి. నోటితో ఊదితే పడిపోయేటటు వంటి స్థితి. పిల్లల్లో ఎక్కువ మరణాలు ఉంటున్నాయి. సరైన పరిశుభ్రత లేక ముఖ్యంగా పౌష్టికాహార లేమితో సోమాలియా ఉంది. సాయం కోసందేశాలు ముందుకు రాకపోవడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి సంస్థ అయిన అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ సోమాలియాకు కరవుబారిన పడిన దేశాలకు సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ ఆహార సంస్థ ఇటలీలోని రోమ్‌లో ఉంది. విశ్వంలోని దేశాలు కరవు బారిన పడి ఆకలిచావులు ఉధృతమవుతున్న దేశాలలో ఈ సంస్థ సహాయాకారిగా ఉంటోంది. ఇటీవల కరవును ఎదుర్కొంటున్న దేశాలలో సోమాలియాలోనే ఎక్కువ. ఆకలిచావులు కూడా ఈ దేశంలోనే ఎక్కువ. ఆకలి అనేది దేశాలకు ఓసామాజిక సమస్య. ఇప్పుడు నవీన యుగంలో ఆకలిచావులు సంభవించడం ఏ దేశానికి శ్రేయస్కరం కాదు. అవి దేశాలను తిరోగమనంవైపు నడిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలి అంటే విశ్వంలోని వివిధ దేశాల మధ్య సహకారం ఉండాలి. ఏ ఒక్క దేశం ఆకలి బారిన



పడకూడదు. ఆకలి,కరవు, సోమాలియాలోనే కాకుండా హైతి, గ్వాటెమాల, మడగాస్కర్, జింబాబ్వే, నైజర్, కెన్యా, బిబౌటి ఈ దేశాలలో కూడా కాస్తో,కూస్తో ఉంది. వాతావరణ కాలుష్యం ఎక్కువ వర్షాలు అంతంతమాత్రమే. ఇక కరవు సర్వసాధారణమైంది. ప్రజలువాటితో మమేకమై జీవనం సాగిస్తున్నారు. ఆపన్న హస్తం అందించే వారివైపు, దేశాలవైపు చూస్తున్నాయి. ఈ దేశాలలో విపరీతమైన వేడిఉండటం కూడా ఒకలోపం. నేటికీ ఇథియోపియాలోని అడిస్ అబాబాలో ప్రపంచంలోని అన్ని దేశాల కంటే విపరీతమైన ఎండ,వేడిమి,అక్కడ కరవు తాండవం చేస్తోంది. అయినా నూనెగింజలు, చర్మాలు, కాఫీ మొదలైన వాటితో ఆ దేశానికిఆదాయం సమకూరుతోంది. వాటితో నష్టాలు పూడ్చుకొని నిలబడుతోంది. విశ్వంలో ఎక్కడా ఆకలి, కరవు అనే మాట వినిపించకూడదని అన్నిదేశాలు తేటతెల్లం చేస్తున్న ఆశించిన ఫలితాలు రావడం లేదు. విశ్వంలోని దేశాలు అనేక కూటములు ఏర్పాటు చేసుకుంటూ ఉంటాయి. ఆ కూటములలో ఎంతసేపు సహకారం, శాంతి, సుస్థిరత అనే మాటలే వినపడుతున్నాయే కాని కరవు, ఆకలితో అలమటిస్తున్న దేశాల ప్రజలకు సహాయం అందించాలన్న యోచన ఏదేశానికి లేకపోవడంకించిత్ ఆశ్చర్యం అనిపిస్తుంది. ఏతావాతా భారతదేశం ఒక్కటే ఆయా దేశాలవైపు చూసి చలించి ఎంతో కొంత సహాయం చేస్తుంది. కాని మిగతా దేశాలు ఏ సహాయం చేస్తున్నాయో తెలియడం లేదు. మనకు పొరుగున ఉన్న శ్రీలంక ఆర్థిక సంక్షోభానికి లోనైనప్పుడు భారత్ ఇంకా సహాయం అందిస్తోంది. పాక్‌లో కూడా కరవు వరదలు వచ్చిన దరిమిలా భారత్ సహాయసహకారాలు అక్కడి పౌరులకు కావలసిన సౌకర్యాలు అందిస్తోంది. ఇది హర్షించదగ్గ పరిణామం. ప్రపంచంలో ఎక్కడా కూడా కరవు,ఆకలి వినపడకుండా అభివృద్ధి చెందిన దేశాలు ఒక కూటమిగా ఏర్పడి వెనుకబడిన, అత్యంత వెనుకబడిన దేశాలకు సాయంచేయడానికి మేము ముందు ఉంటాం అని ప్రకటించాలి. అటువంటి అభివృద్ధి చెందిన దేశాల కూటమి ఏర్పడవలసిన అవశ్యకత ఉంది. అభివృద్ధి చెందినదేశాల లక్ష్యం,వెనుకబడిన దేశాలలో ఎక్కడా ఆకలి, కరవు అనేది వినపడకుండా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. ●

# పరమపద సోపానానికే 'పాద' ప్రస్థానం!

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

రాజకీయాల్లో రాణించాలంటే ప్రజాసేవలో మమేకమైనా అయ్యుండాలి. లేకుంటే పాదయాత్రల పేరుతో జనంలోనైనా ఉండాలన్న ధర్మసూక్ష్మం రాజకీయ నేతలంతా ఇప్పటికే వంటబట్టించుకున్నారు. రాజకీయాల్లో పీకే అంటే జాతీయస్థాయిలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అని తెలుగు రాష్ట్రాల్లోనైతే పవన్ కళ్యాణ్ గుర్తొస్తారు. ఉన్నట్టుండి వ్యూహకర్త హోదా నుండి రాజకీయవేత్త హోదా కోసం తాపత్రయపడుతున్నారో ఏమోకానీ ప్రశాంత్ కిషోర్ కూడా పాదయాత్రకు బయలుదేరారు. కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన కింగ్ కావాలనుకుని అర్జెంట్‌గా పాదయాత్రకు బయలుదేరారంటే ఆయన మనసులోని మాట ఇప్పటికే జనానికి అర్థమైపోయింది. పాదయాత్రల ప్రస్థానం పరమపద సోపానానికేనని అందరికీ తెలిసిందే. అలాంటి ఆకాంక్షలున్న వారికి పాదయాత్రలు తప్పవు. ప్రశాంత్ కిషోర్ తమతో ఉన్నాడంటే విజయం తమతో ఉన్నట్లు ఇంకా దేశంలోని చాలా ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి. ఆయన ఆయా పార్టీల వెంట ఉన్నారో లేదో చెప్పలేం కానీ చాలాపార్టీలు పీకే తమ వెంట ఉన్నాడని ఇప్పటికీ చెప్పుకొంటూనే ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో రాజకీయంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా అది ప్రశాంత్ కిషోర్ ప్లాన్ ప్రకారమే జరిగిందని భావనలో ఆయా పార్టీల కార్యకర్తలు, మీడియా కూడా ఊహించుకునే పరిస్థితి ఉంది. అలాంటి ప్రాచుర్యాన్ని పొందడానికే పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ ప్రభ ఏమీ తగ్గిపోలేదని చెప్పుకోవచ్చు. రాజకీయ వేత్తలకైతే పాదయాత్రలు తమ రాజకీయపథ నిర్దేశిస్తాయని నమ్మే రోజుల్లో మనం ఉన్నాం. మొన్నా మధ్య వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 1475 కిలోమీటర్ల మేరకు చేసిన పాదయాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఆ తర్వాత జగన్మోహన్‌రెడ్డి కూడా 3648 కిలోమీటర్ల మేర ప్రజాసంకల్ప, ఓదార్పు యాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి సీట్లో కూర్చోగలిగారు. వారిద్దరికీ పాదయాత్రలో జనం బ్రహ్మరథం పట్టిపదవుల్లో కూర్చోపెట్టారన్నది జన విదితమే. పాదయాత్రల పరమార్థం పరమపద సోపానమన్నది ఎవరూ కాదనలేని సత్యం. తాజాగా రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల తెలంగాణలో పాదయాత్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవే ఆమె అంతిమ లక్ష్యం. తాజాగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టినా చేకూరని ప్రయోజనం పాదయాత్రల వల్లనే చేజిక్కించుకోవచ్చుననే ఆలోచనతో యువరాజు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో ముందుకు కదిలారు.



ప్రశాంత్ కిషోర్

మంచి స్పందనే లభిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ వ్యూహకర్త కింగ్ మేకర్ స్థానాన్ని ఒదిలి కింగ్ అవ్వాలనుకుంటూ పాదయాత్రల దారిపట్టారు. బీహార్లో తాను మర్యాద పోగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలని నిర్ణయం జరిగిపోయింది. కొంతకాలం క్రితం కాంగ్రెస్‌లో చేరి కీలకంగా మారి చక్రం తిప్పాలనుకున్నా అక్కడ యువరాజ బృందం పీకే పప్పులు ఉడకనివ్వలేదు. దాంతో బీహార్‌లోనైనా పర్వాలేదని సరిపెట్టుకున్నట్లున్నారు. బీహార్‌లోని పశ్చిమ చంపారన్ నుంచి 3500 కిలోమీటర్ల మేర సాగే 'జన్ సురాజ్' ప్రచారంలో భాగంగా పాదయాత్ర ప్రారంభించారు. మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని యాత్ర ప్రారంభించినా అనుకున్నంత స్పందన రాలేదు. అదలా ఉంచితే నేరుగా రాజకీయాలలో ప్రవేశించడానికి ఇది ముందస్తు కసరత్తుగానే భావించాలి. దాదాపు సంవత్సరంపైగా సాగే ఈ పాదయాత్ర అనంతరం ఎలాగూ ఎన్నికల క్షేత్రంలో ప్రవేశించే రోజువస్తుంది. ఇదేమీ తలవని తలంపుతో చేపట్టిన యాత్రకాదు. 2018లో జేడీయులో చేరిన ప్రశాంత్‌కిషోర్ తొలినాళ్లలో ఆపార్టీ ఉపాధ్యక్షునిగా అగ్రతాంబూలం అందుకున్నారు. కానీ ఆ పార్టీ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌తో ఎక్కడో బెడిసి కొట్టడంతో ఆ పార్టీ ఉద్వాసన పలికింది. తొలుత బిజెపి, మలి విడత ఆంధ్రాలో, పశ్చిమబెంగాల్‌లో, తమిళనాడు రాష్ట్రాల్లో తాను వ్యూహకర్తగా ప్రచార తతంగం నడిపిన పార్టీలను అధికార పీఠం ఎక్కించడంలో ప్రశాంత్ కిషోర్ పాత్ర తక్కువేమీ కాదు. ఆపై ప్రశాంత్ కిషోర్ బృందంలోని ద్వితీయ శ్రేణి వ్యూహకర్తలు రాజకీయపార్టీ సేవల్లో విస్తృత తర్ఫీదు పొంది ఎవరి దారి వారు చూసుకున్నారు. కొన్ని రాష్ట్రాలలో పీకే శిష్యులే సొంతంగా వ్యూహకర్తలుగా ఎదిగారు. అయినా పీకే సేవలను ఇంకా కొనసాగిస్తున్నాయి. ఇన్నాళ్లూ కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు స్వయంగా తానే రాజు కావాలని అనుకుంటున్నట్లు ఆయన చేపట్టిన పాదయాత్రల సంకల్పం చెబుతోంది. అందుకే బీహార్ ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతిపాదనను ఆయన తోసిపుచ్చడం చూస్తే బీహార్ జనానికి దగ్గర కావాలనే ప్రయత్నం తేటతెల్లమైంది. అందుకే జనం ఏమీ చెబుతారో విందామని జనంలోకి కదిలారు. అనుకున్నంత స్పందన రాకపోయినా సరే జనంలోకి వెళ్లే కొద్దీ వాళ్లే ఆదరిస్తారు. పైగా వారి వద్ద కొత్తరకం జిమ్మిక్కులు ఎలా చేయాలో ఆ విద్యలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్‌కు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మధ్య కొంతమంది యాత్రలకు పద నిర్దేశకత్వం ఆయనదే కనుక దానిని రక్తికట్టించే మహావిద్యలు ఆయనకు కొత్తేమీకాదు. జనామోదం పొందుతారనే ఆశిద్దాం. ●

# నాడు నేడు అంటే ఇదేనా

**చెరుకుపల్లి , అక్టోబరు 16, ప్రభాతవార్త:** నిత్యం వందలాది మంది విద్యార్థులు అభ్యసించే గుళ్ళపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలవటంతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో వర్షపు నీరు నిలవకుండా తీసుకున్న చర్యలు నేడు లేకపోవటంతో పాఠశాల ఆవరణలో వర్షపు నీరు చెరువును తలపిస్తున్నది. నెలల తరబడి వర్షపునీరు బయటకుపోక వ్యర్థాలు కుళ్ళి తీవ్ర దుర్గంధం వెదజల్లటమేకాకుండా దోమలు వ్యాప్తి చెందుతూ విద్యార్థులకు ఇబ్బందికరంగామారింది. పాఠశాలను నాడు నేడు క్రింద ఆధునీకరిస్తున్నామని చెప్పే ప్రభుత్వ చర్యలు ఇక్కడ శూన్యంగా కన్పిస్తున్నాయని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.



**చెరువును తలపిస్తున్న గుళ్ళపల్లి జడ్పి ఉన్నతపాఠశాల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న గుళ్ళపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు**

గత ప్రభుత్వ హాయంలో ఎంతో అభివృద్ధికరంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ చర్యలను నేటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా గాలికొదిలేసి ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తున్నదని టిడిపి నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ , కార్యదర్శి పఠాన్ మున్నా, కాటూరి నాగేశ్వరరావు, బాపట్ల పార్లమెంటరీ యువనాయకులు ఉప్పాల సాంబశివరావు, చక్రవర్తి,అజీముద్దీన్, ముక్తేశ్వరరావు, పలువురుపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# పోషకాహారం అందజేత

**అమృతలూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం మోపర్రు ఎఆర్‌సి హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల నేపధ్యంలో వంద సేవా కార్యక్రమాలలో భాగంగా అమృతలూరుకు చెందిన క్రొత్తపల్లి సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారుడు ఎన్ఆర్ఐ క్రొత్తపల్లి రామకృష్ణ ఆర్థిక సహకారంతో క్రొత్తపల్లి భాస్కరరావు, పచ్చల సుధాకర్‌ల చేతుల మీదుగా ఎఆర్‌సి హాస్టల్ నిర్వాహకులు పి రాజుకు పోషక ఆహారం అందజేశారు. విద్యార్థులకు నెల రోజులకు సరిపడా పెసలు, శనగలు, బఠానీలు వంటి పోషకాహారాన్ని అందించిన దాతలకు హాస్టర్ నిర్వాహకులు పి రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా, ఆరెమండ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# వర్షం నీటి మళ్ళింపు

**తాడేపల్లి, అక్టోబరు 16, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ పరిధిలోని మంగళగిరి-తాడేపల్లి శివారు నవులూరు ఎన్‌టిఆర్ కాలనీలోని పలు వీధులు , నివాస గృహాలు గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు నీట మునిగాయి. దీంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రజల ఇబ్బందులను సామాజిక మాద్యమాలద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్‌కె ఆదేశాలతో స్పందించిన అధికారులు ఆదివారం జెసిబి సాయంతో వర్షం నీటి మళ్ళింపు చర్యలు చేపట్టారు. సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌కెకు, నగర పాలక సంస్థ అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# శ్రీ పార్వతి అమ్మవారికి శ్రీ చక్ర అర్చన

**కొల్లూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ పార్వతి అమ్మవారి దేవస్థానంలో శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ పీఠ సాంప్రదాయ శిష్యులచే శ్రీ పార్వతి అమ్మవారి దేవస్థానం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చక్రార్చన జరిగింది. కార్యక్రమాన్ని చొప్పర్ల రమణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# గర్భవతులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

**కొల్లూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు అయిన గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్లను అంగన్‌వాడీ కార్యకర్తలు సక్రమంగా అందజేయాలని వైస్ ఎంపిపి మురాల రాంబాబు అన్నారు. స్థానిక కొల్లూరులో పలు అంగన్‌వాడి కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం చిన్నారులకు తయారు చేసి అందించాలన్నారు. పిల్లలకు పిసి 1, పిసి 2 ద్వారా విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కొల్లూరు సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, ఎంపిటిసి ఇంటూరు ప్రవీణ్, అంగన్‌వాడీ కార్యకర్తలు అపర్ణ, అరుణ, సత్యవతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



# ఘనంగా సోము వీర్రాజు జన్మదిన వేడుకలు

**కొల్లూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు జన్మదినం సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని సోము వీర్రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి బాపట్ల జిల్లా ప్రధానకార్యదర్శులు సుగ్గున గణేష్‌బాబు, రాంపల్లి జగన్నాధశాస్త్రి. రానున్న రోజుల్లో సోము వీర్రాజు నాయకత్వంలో బిజెపి రా ష్ట్రంలో అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార ్యవర్గ సభ్యుడు వద్రాణం ఉదయ్‌రామ్ ఉన్నారు.



# షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ యాసిన్ సేవలు నిరుపమాణం

## -అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహ్మద్(మాము)

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ముస్లీం మైనార్టీల సంక్షేమానికి దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ చేసిన సేవలు నిరుపమాణమని అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహ్మద్(మాము) అన్నారు. యాసిన్ జయంతి సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాము మాట్లాడుతూ యాసిన్ అంజుమన్ కమిటి ఛైర్మన్‌గా ముస్లీం మైనార్టీల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారన్నారు. యాసిన్ తనయుడు షేక్ సైఫుల్లా మాట్లాడుతూ తన తండ్రి యాసిన్ ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ముస్లీంల సంక్షేమానికి, పేదల సంక్షేమానికి యాసిన్ విశేషంగా కృషి చేశారన్నారు. సేవా కార్యక్రమాల ద్వారానే సంతృప్తి కలుగుతుందన్న ఉద్దేశంతోనే యాసిన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారన్నారు. యాసిన్ సూచించిన మార్గం అనుసరణీయమన్నారు. గోతాలస్వామి ఆశ్రమంలోని చిన్నారులకు, వృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం బాష, కొలిపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఈకెవైసీ నూరుశాతం పూర్తి చేయాలి

## - సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదేశం

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ప్రతి రైతుకు సంబంధించిన పంట నమోదు, ఈకెవైసీ నూరుశాతం పూర్తి చేయాల్సిందేనని తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదేశించారు. నిడుబ్రోలు రైతు భరోసా కేంద్రాన్ని ఆదివారం ఆమె సందర్శించి పంట నమోదు, ఈకెవైసీని పరిశీలించారు. తెనాలి సబ్ డివిజన్‌లో పొన్నూరు, దుగ్గిరాల, తెనాలి మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు. సబ్ డివిజన్ పరిధిలో 80శాతం పైగా నమోదైన మండలాలున్నాయన్నారు. పొన్నూరు మండలంలో



**రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొంటున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు**

71.71శాతం పూర్తయిందన్నారు. నిడుబ్రోలు రైతు భరోసా కేంద్రం పరిధిలో 57శాతం మాత్రమే నమోదైనట్లు చెప్పారు. నూరుశాతం ఎందుకు కావడంలేదని సబ్ కలెక్టర్ ప్రశ్నించగా అందుకు రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎడిఎ తిరుమలాదేవి సమాధానం చెప్తూ ఎక్కువగా ఇతర దేశాల్లో ఉన్నటువంటివారు ఓటిపి చెప్పడానికి ఇష్టపడడం లేదన్నారు. ఓటీపికి సమయం కూడా రెండు నిమిషాలే ఉండడంతో విదేశాల వారి వద్ద నుంచి వివరాలు నమోదు చేసే లోపు ఓటిపి సమయం పూర్తవుతుందన్నారు. ఇలాంటి కారణాల వల్ల నూరుశాతం పూర్తి కావడం లేదన్నారు. సంబంధిత రైతుకు సంబంధించిన వివరాల్లో రిమార్కుల్లో వారు చెప్పిన సమాధానాన్ని నమోదు చేస్తున్నట్లు కూడా అధికారులు చెప్పారు. ఆదివారంతో పంట నమోదు, ఈకెవైసీ సమయం పూర్తవుతున్న నేపథ్యంలో ఎక్కువశాతం నమోదు అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. రెవన్యూ, వ్యవసాయాధికారులు సమన్వయంతో పనిచేస్తే నూరుశాతం పూర్తి చేయవచ్చని సూచించారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ నన్నపనేని వీరయ్యచౌదరి తదితరులున్నారు.

# అర్హులందరికీ న్యాయం చేస్తాం

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎన్జీవో కాలనీలో అర్హులైన ప్రతి ఒక్క ఎన్జీవోకి న్యాయం చేయడమే ధ్యేయంగా జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు నేతృత్వంలో పనిచేస్తున్నామని ఎన్జీవో కాలనీ ఇళ్ళ స్థలాల విచారణ కమిటి ఛైర్మన్ నాగూర్ షరీఫ్ అన్నారు. స్దానిక ఎన్జీవో కాలనీలో ఆదివారం ఇళ్ళ స్థలాల కేటాయింపు దారుల నుంచి అందుకు సంబంధించిన పత్రాలను సేకరించారు. సుమారు గత 25 సంవత్సరాల నుంచి ఎన్జీవోలు ఇంటి నివేశన స్థలాల కోసం ఎదురు చూశారన్నారు. అసోసియేషన్ తరపున 18ఎకరాలు కొనుగోలు చేసి అన్ని హక్కులున్నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల చాలా ఆలస్యమైందన్నారు. అర్హులందరికీ ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ చేసేందుకు కాలనీలో ప్లాట్లు ఎలాట్ అయిన వారి వద్ద నుంచి సంబందిత పత్రాలను సేకరిస్తున్నామన్నారు. మొత్తం 231మందికి గాను ఇప్పటి వరకు పత్రాలు సమర్పించినవారు 167మంది అని చెప్పారు. మిగిలిన వారి వద్ద నుంచి కూడా పత్రాలు సేకరించేందుకు మరో పది రోజుల పాటు గుంటూరులోని ఎన్జీవో హోంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజు సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు హెల్ప్ డెస్క్ పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం 167మందికి సంబంధించిన డాక్యుమెంట్లను వెరిఫికేషన్ చేసి మొదటి విడతగా రిజిస్ట్రేషన్‌లు చేస్తామన్నారు. వచ్చే నెలాఖరులోపు మొదటి విడతలో కొంత మందికి రిజిస్ట్రేషన్లు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మరో పదిరోజుల్లో మాకు అందిన పత్రాలను పరిశీలించి ఫైనల్ జాబితాను ప్రకటిస్తామన్నారు. ఇళ్ళ స్థలాల విషయంలో ఎలాంటి దళారులను ఆశ్రయించవద్దని కోరారు. అసలైన ఎన్జీవోలకు న్యాయం చేసేందుకే జిల్లా ఎన్జీవో కమిటి పనిచేస్తోందన్నారు. ఈ విషయంలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.శ్యాంసుందర శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, అనీల్‌కుమార్, యన్.శివప్రసాద్, వి.శ్రీవాణి, ఐ.సాంబశివరావు, ఆనందసాయి, అమానుల్లా, రాజశేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌సీసీ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ చిట్టిబాబు

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండముది గ్రామానికి చెందిన తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి డాక్టర్ పి.చిట్టిబాబును నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్‌సీసీ)జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలోని వ్యక్తిని జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం అభినందనీయమని పలువురు వక్తలు అభినందనలు తెలిపారు. పాత పొన్నూరులోని తెలుగు బాప్టిస్టు చర్చి అధ్యక్షుడు కె.కృపారావు తదితరులు చిట్టిబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జార్జిముల్లర్, ప్రధానకార్యదర్శి మనోజ్, పలువురు సంఘస్తులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** కారు అదపుతప్పి చెట్టును ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన. పొన్నూరు రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సాంబశివనగర్ కాలనీకి చెందిన వల్లంశెట్టి సాయి భరత్(26) ఆదివారం పొన్నూరు నుంచి గుంటూరుకు కారులో బయలు దేరాడు. మండలంలోని మునిపల్లె, మామిళ్ళపల్లి అడ్డరోడ్డు మధ్యలో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో సాయిభరత్ అక్కడిక్కడే మృతి చెందాడు. రూరల్ ఇన్‌చార్జి ఎస్సై వెంకట్రాది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

**మాచర్ల క్రైం, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మానవత్వం చాటుకొని తమ ఆటోలో మరచివెళ్ళిన ప్రయాణికురాలి బ్యాగును పోలీసులకు అప్పజెప్పి తన నిజాయితీని ఆటో డ్రైవర్ చాటుకున్నాడు. ఆదివారం మాచర్ల పట్టణ సమీపంలోని గ్రామం నుంచి పట్టణానికి ఆటోలో ఓ మహిళ వస్తుంది. తనతో పాటు సుమారు రూ. 3లక్షల విలువైన బంగారు వస్తువులను బ్యాగులోనే ఉంచి హడావుడిగా వేరే ప్రాంతానికి వెళ్ళాలనే ఆలోచనతో హడావుడిగా వెళ్ళింది. ఆటో డ్రైవర్ తన ఆటోలో ఉన్న బ్యాగును మానవత్వం చాటుకొని పోలీసులకు అప్పగించాడు. పోలీసులు మహిళ వివరాలు తెలుసుకొని పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఆమెకు అప్పజెప్పారు. ఆటో డ్రైవర్ నిజాయితీకి సిఐ బాలకృష్ణ, ఎస్ఐ అరుణలు అభినందించారు. మహిళ డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో ప్రతి ఒక్కరి అభివృద్ధి వైకాపాతోనే

**మాచర్ల టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చిన్న, పెద్ద అందరి అభివృద్ధి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని ప్రభుత్వం ద్వారా లబ్దిదారులు పొందిన లబ్ధిని వివరించారు. ప్రతి గడపగడపకు వెళ్ళి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు అయిన తరువాత దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అవినీతి రహితంగా అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కుల, మత, రాజకీయాలు చూడకుండా కేవలం అర్హతను బట్టి చిన్న, పెద్ద ప్రజలకు నేరుగా వారి ఖాతాలలో నగదు పడేలా చేస్తున్న సీఎం జగన్ అన్నారు. బోరు, వాటర్ ట్యాంక్ ప్రారంభించారు.ఆయన అందిస్తున్న మంచి పథకాలను చూసి రాబోయే ఎన్నికలలో వైసిపిని గెలిపించాలన్నారు. పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా బుగ్గవాగు నీటితో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తురక కిషోర్, కుర్రి సాయి మార్కొండారెడ్డి, పోలూరి నరసింహరావు, కౌన్సిలర్లు లెనిన్‌బాబు, శంకర్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖపట్టణంలో మంత్రి విడదల రజనిపై దాడిని ఖండించిన వైసిపి నాయకులు

**చిలకలూరిపేట, అక్టోబరు16,ప్రభాతవార్త:** విశాఖ పట్టణంలో బిసి వర్గానికి చెందిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజనిపై జనసేన పార్టీనాయకులు దాడిచేయటాన్ని భేషరతుగా జనసేన నేత పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని ఆదివారం సాయంత్రం వైసిపి కార్యలయంలో ఎర్పాటుచేసిన



విలేకరుల సమావేశంనలో వైసిపి నాయకులు డిమాండ్‌చేశారు. మూడు రాజధానులు, మూడు ప్రాంతాల అభివృద్ధి అనే నినాదాన్ని ప్రజలలోకి విస్త్రతంగా మా నాయకురాలు, మహిళామంత్రి విడదాల రజిని తీసుకువెళ్లడాన్ని జీర్ణించుకోలేక జ్యోతిరావుపూలే వారసులమని చెప్పుకునే మీరు విచక్షణ మరచి దాడిచేయటం దారుణమన్నారు. మహిళలపై దాడులు చేయటమే జనసేన పార్టీ సంస్కృతా అని వారు ప్రశ్నించారు. అదేవిధంగా విశాఖ గర్జనలో పాల్గొని తిరిగివస్తున్న రాష్ట్ర మంత్రులపై జనసేన దాడుల చేయటం సిగ్గుమాలినచర్య అని వారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు రాచమంటి చింతారావు, అన్నపురెడ్డి శ్రీలక్ష్మీ, మారుబోయిన నాగరాజు, బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు, బిట్రా రాజేంద్ర, నకరికంటి శ్రీకాంత్, కందుల శ్రీకాంత్, సిరాజ్, ఈశ్వర్, తన్నీరు కోటేశ్వరరావు, చల్లా శ్రీను, అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు, కుంచాల వెంకటేశ్వర్లు, పట్టణపార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ పాల్గొన్నారు.

# సస్పెండ్ ఎందుకు చేశారో ఇప్పటికీ తెలియదు

## - సస్పెండ్‌కు కారణాన్ని అధిష్ఠానం చెప్పాల్సి ఉంది- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నన్నెందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ నాకు తెలియదని, కారణం తెలిపి స్పష్టం చేసినట్లుయితే బాగుండేదని మాజీ ఎమ్మెల్యే, మాజీ సమన్వయకర్త రావి వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతూ ఇబ్బందులకు గురి కావడమే తాను చేసిన నేరామా? అని ప్రశ్నించారు. పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాలలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉండడం తాను చేసిన నేరామా? అని ప్రశ్నించారు. 2014లో ఓటమి పాలైనప్పటికీ, నిరుత్సాహ పడకుండా నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ పార్టీని బలోపేతం చేయడం తప్పా అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో ఉండి అనేక పోరాటాలు చేయడం, కేసులు నమోదు చేయడం వంటివి జరిగినా ఎక్కడా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగానన్నారు. ఇంకా ఇప్పటికీ టిడిపివారు పెట్టిన కేసులకు కోర్టులకు హాజరవుతూ కేసులను ఎదుర్కొంటున్నాన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశించిన విధంగా గడప గడపకు, పల్లెనిద్ర, నవరత్నాలు, ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించానన్నారు. కుల సమీకరణాలలో భాగంగా 2019లో పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినప్పటికీ అధికారిక అభ్యర్థి విజయానికి చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు. ఈ విషయం పొన్నూరు నియోజకవర్గ కార్యకర్తలకు ప్రజలందరికీ తెలుసని చెప్పారు. పార్టీ ఎమ్మెల్యే వున్న తరుణంలో కార్యకర్తలలో ఏ విధమైన అపోహలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతోనేగత మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గానికి దూరంగా ఉన్నాన్నారు. పొన్నూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు తనతో సన్నిహితంగా ఉంటున్నారనే అక్కసుతో స్వంతపార్టీ బాధ్యతాయుత స్థానాలలో వున్నవారే వేధింపులకు గురిచేయడం, దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం వంటి అనైతిక చర్యలకు పాల్పడిన సందర్భాలున్నాయన్నారు. సంగం డెయిరీలో అవినీతికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేస్తున్నానన్నారు. స్వంత పార్టీలోని కొంతమంది నాయకులకు అది కంటగింపుగా మారిందని అనుకుంటున్నాన్నారు.రెండు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ నమ్మిన పార్టీకి, నాయకునికి విధేయునిగానే, నిబద్దతతో పనిచేశానన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సంఘటన ఒక్కటంటే ఒక్కటి కూడా నా రాజకీయ జీవితంలో లేదన్నారు. ఈ విషయంలో ఎవరితోనైనా బహిరంగ చర్చకు సిద్ధమేనన్నారు. పదవి, గుర్తింపు వున్నా, లేకున్నా పార్టీ కోసం ఎంతో నిబద్ధతో పనిచేస్తున్న నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారో చెప్పాల్సిన నైతిక బాధ్యత పార్టీ పెద్దలపై ఉందన్నారు. లేనిపక్షంలో పార్టీ పేరు చెప్పుకుంటూ ప్రత్యర్థులతో కుమ్మకై కుట్రపూరిత రాజకీయాలు చేసే కుహన నాయకుల బ్లాక్‌మెయిలింగ్‌కు అధిష్ఠానం తలొగ్గిందని నాయకులు, కార్యకర్తలు అపోహపడే ప్రమాదముందన్నారు. కార్యకర్తలు, నాయకులు పార్టీపై ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని, విమర్శలు, ప్రత్యారోపణలు చేయవద్దని, రాన్నున్న రోజుల్లో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుందామని రావి వెంకటరమణ సూచించారు.



**మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ**

# పన్నులతో నడ్డి విరుస్తున్న వైకాపా

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 16,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 21వ తేదీన జరిగే పొన్నూరు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. స్దానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారాన్ని చేపట్టిన తర్వాత పన్నులు బాదుడుతో ప్రజల నడ్డి విరిచేశారన్నారు. నేడు వైకాపా ప్రభుత్వంలో సామాన్యుడి బ్రతుకు భారంగా సాగుతుందన్నారు. మునిసిపాలిటీలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్నులు రివ్యూ చేసుకొని ఏ మేరకు పెంచాలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్లాబ్ ప్రకారం కాకుండా ఆస్థి విలువ ప్రకారం 15శాతం పెంచడం దారుణమన్నారు. ప్రతి ఇంటి యజమాని ప్రతి సంవత్సరం 40-50శాతం మేరకు పన్నులు చెల్లించాల్సి వస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అసలు పన్నులు పెంచలేదన్నారు. ప్రజలకు మౌళిక వసతులు కల్పించాల్సిన బాధ్యత మునిసిపాలిటీకి వున్నప్పటికీ ఇంత ధారుణంగా పెంచడం అన్యాయమన్నారు. విద్యుత్ ఛార్జీలు, యూజర్ ఛార్జీలు, చెత్త పన్నులతో ప్రజలు నడ్డివిరిగిపోతుంద న్నారు. మరీ విచిత్రమేమిటంటే ఒక కళ్యాణమండపంలో వివాహం జరుగుతుందంటే రూ.వెయ్యి చెల్లించాల్సిందే. ఇదెక్కడి న్యాయమని నరేంద్ర ప్రశ్నించారు. పెద్ద మొత్తంలో మునిసిపల్ పరిధిలో ఆస్తుల విలువను పెంచి, దాని ఆధారంగా పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ సరైన విధానం కాదన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాన్ని మోపాయ న్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలివిగా పెంచే ధర ఎక్కువ, తగ్గించే ధర తక్కువగా ఉందన్నారు. ఇక మన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాత్రం ఇతర రాష్ట్రాల్లో పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించినా ఇక్కడ మాత్రం ససేమిరా అంటున్నారన్నారు. మన రాష్ట్ర సరిహద్దుల్లో పెట్రోలు, డీజిల్‌పై రూ.7నుంచి రూ.8వరకు తక్కువన్నారు. మొన్న ఏదో ఒక గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పర్యటిస్తుంటే ఓ దళిత వాడలో విద్యుత్ బిల్లుతో అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో దళితులకు ఎలాంటి విద్యుత్ బిల్లు వసూలు చేయలేదన్నారు. అదే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రూ.500లు వసూలు చేస్తున్నారని ఎస్సీ కాలనీల్లోనిమహిళలు చెప్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే మాజీ సీఎం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ మూడున్నరేళ్ళలో వైకాపా ప్రభుత్వం పరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమైదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులు, విద్యావంతులపై ఉందన్నారు. సమావేశంలో షేక్ బాజిసాహెబ్, అనిశెట్టి వీరబాబు, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, ఆకుల సాంబశివరావు,బొర్రు రామారావు, పిన్నమనేని కోటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరరావు, లక్ష్మీనారాయణచౌదరి, చీమకుర్తి నాగభూషణరావు(అచ్చియ్య), మొవ్వా వెంకటకృష్ణ, తోట ప్రసాద్, యరసాని శ్రీరామమూర్తి, బండావంశీ, చెన్నుపాటి భాస్కర్,ఆరె వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో మంత్రులపై దాడి అబద్ధం

**అచ్చంపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త) :** విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో మంత్రులపై దాడి జరిగిందని అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు అన్నారు. స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు మల్లం వీరభద్రరావు మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా



**సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు**

ధూషిస్తున్నారన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో మంత్రులపై జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడి చేశారని అబద్ధాన్ని సృష్టించి వైకాపా నాయకులు ప్రచారం చేస్తున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ నిర్వహించే జనవాణి కార్యక్రమం జరిగితే వైకాపా ఎం.పి.లు, మంత్రుల దోపిడి బయటపడుతుందనే భయంతోనే కావాలనే పవన్‌కళ్యాణ్ వచ్చే సమయానికి వారికి వారే వివాదం సృష్టించుకొని జనసేన పార్టీమీదకు రుద్దడం అన్యాయమన్నారు. రానున్న రోజుల్లో అధికారపార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను రాష్ట్ర ప్రజలకు చూపించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్రం రామ రాజ్యం కాకుండా రావణ రాజ్యంగా మారిందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దేశెట్టి అనంతరామయ్య, పోలిశెట్టి వెంకయ్య, నీలం ప్రసాద్, కొమరాల రమేష్, మండల నాయకులు అడ్డేపల్లి రమేష్, పసుపులేటి సురేష్, గణేష్, ఉపేంద్ర, సాంబశివరావు, నంబూరు వీరాంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల తీరు అప్రజాస్వామ్యం

**గురజాల,అక్టోబర్16,ప్రభాతవార్త,**విశాఖపట్నంలో జనవాణి కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన జనసేనపార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ను పట్టణం వదిలి వెళ్ళి పోవాలని పోలీసులు కోరడం



అప్రజాస్వామ్యం మని గురజాల జనసేన నాయకులు అన్నారు.జనసేన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ-అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను,కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా జనసేన కార్యదర్శి బడిదెల శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు డిప్పిటి.నరసింహారావు,ఉపాధ్యక్షులు కె.వీరాస్వామి,వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కళ్యాణ్,నాయకులు ప్రసాదు,మామిడి ముత్యాలు,షేక్ మస్తాన్,వెంకటకృష్ణ ఉన్నారు.

# విశాఖ లో జనసేన నాయకులు అక్రమ అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధం

**గురజాల,అక్టోబరు 16,ప్రభాతవార్త,** విశాఖపట్నంలో జనసేన నాయకులు,కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని జనసేన జిల్లా కార్యదర్శి కటకం అంకారావు అన్నారు.ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల క్రితమే విశాఖపట్నంలో జనవాణి కార్యక్రమం నిర్వహించేందుకు మా అధినేత పవన్‌కళ్యాణ్ నిర్ణయించుకున్నారని తెలిపారు.పవన్ కళ్యాణ్ పర్యటన తో విశాఖ పట్నంలో వైసిపి ప్రభుత్వం బండారం బయటపడుతుందని ఆ భయంతోనే గత వారం నుండి పవన్ కళ్యాణ్ పై మంత్రులు ఇష్టమొచ్చి నట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.విశాఖ లో పరిస్థితి ని కంట్రోల్ చేయడంలో పూర్తిగా పోలీసులు వైఫల్యం చెందారని అన్నారు. మా అధినేత పవన్‌కళ్యాణ్ కు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.అరెస్టు చేసిన నాయకులను,కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని అన్నారు.పవన్‌కళ్యాణ్ ను చిన్న ప్రమాదం జరిగిన రాష్ట్రంలో శాంతిభద్రతలు కంట్రోల్ చేయలేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.



**జనసేన నాయకులు కటకం అంకారావు**

# నకరికల్లులో ఇకెవైసి పరిశీలన

**నకరికల్లు, అక్టోబర్ 16 (ప్రభాతవార్త) :** మండలంలో ఈ-పంట నమోదు, ఇకెవైసిని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి పరిశీలించారు. ఆదివారం ఆమె మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇకెవైసి జరిగే విధానాన్ని పరిశీలిస్తున్నామన్నారు. రైతులందరూ తప్పకుండా ఇకెవైసి చేయించుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాలలో 90 శాతం, మరికొన్ని గ్రామాలలో 75 శాతం పూర్తైందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో సిబ్బందిని కలిసి రైతులు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. దీని వలన ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను అమ్ముకోవచ్చన్నారు. రైతు భరోసా నగదు, పంటల భీమా పథకం ఇకెవైసి వలన వర్తిస్తుందని అమలకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనిసెట్టి సుబ్బారావు శతజయంతి వేడుకలు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

అనిసెట్టి సుబ్బారావు శతజయంతి వేడుకలను స్థానిక రెడ్‌క్రాస్ హాల్లో నిర్వహించారు. నరసరావుపేట కళావేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అనిసెట్టి కుమారుడు శాంతకుమార్, డాక్టర్ పి.డి.సుబ్బారావు, సుబ్బ రామిరెడ్డి, రత్నాకర రాము, సాహిత్యవేత్త ఈశ్వర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనిసెట్టి సుబ్బారావు అభ్యుదయ భావుకుడు అని తెలిపారు. అభ్యుదయ కవిత సాహిత్యంలో ఆయనది ప్రత్యేకమైన శైలి అని తెలిపారు. ఆయన రచించిన పాటలపై, రచనలపై కార్యక్రమంలో పాల్గొన్న వారు వివరించారు. ఆయన వారసత్వాన్ని నేటి కవులు, రచయితలు ముందుకు తీసుకెళ్ళాలని వక్తలు పిలుపునిచ్చారు.

# నరసరావుపేట ఇన్‌ఛార్జిగా జాన్‌పాల్

**నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** జైభీమ్ భారత పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా గోదా జాన్‌పాల్‌ను వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ ప్రకటించారు. ఆదివారం ఆ వివరాలను వారు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో భారత పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామని జాన్‌పాల్ తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామంలో పార్టీని విస్తరించడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ అభ్యర్ధిగా ప్రకటించిన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్‌కుమార్‌కు, తనకు అభినందనలు తెలిపిన నాయకులకు ఈ సందర్భంగా గోదా జాన్‌పాల్ కృతజ్ఞతలు తెలిపారు.



# పవన్‌కళ్యాణ్ పర్యటనను అడ్డుకోవడం సరికాదు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

పవన్‌కళ్యాణ్ పర్యటనను విశాఖపట్నంలో అడ్డుకోవడం సరికాదని జనసేన నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, షేక్.అబ్దుల్ రవూఫ్, సుబ్బమ్మ, వంశీ, శ్రీను, సాంబశివరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. విశాఖలో ఉద్దేశపూర్వకంగా జనసేన నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు. రాజకీయ లబ్ది కోసం మూడు రాజధానులు అనే అంశాన్ని ప్రభుత్వం ముందుకు తెచ్చిందన్నారు. ప్రజా సమస్యలను వినిపించకుండా తప్పుదారి పట్టించడానికి అధికార వైకాపా పార్టీ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. విశాఖపట్నంలో పవన్‌కళ్యాణ్ జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇన్ని ఆటంకాలు సృష్టించినా జనసేన పార్టీని అడ్డుకోలేరన్నారు. పోలీస్ యంత్రాంగం అధికారపార్టీకి తొత్తుగా మారిందన్నారు. అదే విధంగా పార్టీ నాయకులను తక్షణమే విడిచి పెట్టాలని, అక్రమ అరెస్ట్‌లను జనసేన నాయకులు ఈ సందర్భంగా ఖండించారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# సమస్యల పరిష్కార వేదికగా గపడగపడకు కార్యక్రమం

**నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** సమస్యల పరిష్కార వేదికగా గపడగపడకు కార్యక్రమం కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని 31వ వార్డులో రెండు రోజుల పాటు గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సమస్యలను



**కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వర్షంలో సైతం అభిమానులు తమకు స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి గడపగడపకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని 20 వార్డులలో ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి పెద్ద ఎత్తున అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు వార్డుకు రూ.20 లక్షల నిధులను ప్రత్యేకంగా సిఎం వై.ఎస్.జగన్ కేటాయించి డ్రైన్లు, రోడ్లు, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 31వ వార్డులో స్థానిక పెద్దచెరువు దర్గా వద్ద నుండి వల్లపుచెరువు వరకు తారురోడ్డును నూతనంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఎటువంటి సమస్యలనైనా ఈ కార్యక్రమం ద్వారా అధికారులతో పరిష్కరించడం జరుగుతుందని, వై.ఎస్.జగన్ పాలనను తిరిగి తెచ్చుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జిలు మీరావలి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశం

**నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆరు నియోజకవర్గాల నుండి ఇన్‌ఛార్జిలు యరపతినేని శ్రీనివాసరావు, జి.వి.ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, కొమ్మాలపాటి శ్రీధర్, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు,



**మాట్లాడుతున్న జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబు, మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు**

జూలకంటి బ్రహ్మారెడ్డి, మల్లిబాబు, ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ నెల 19న నిర్వహించాల్సిన మహానాడు అకాల వర్షాల కారణంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. త్వరలోనే తేదీని మరలా ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకోవాలన్నారు. వికేంద్రీకరణ పేరుతో ప్రభుత్వం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతుందని జి.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో విశాఖలో ప్రభుత్వమే ప్రజాగర్జన నిర్వహించిందన్నారు. పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుపై, తెలుగుదేశంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఏడు నియోజకవర్గాలలో పార్టీని గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

**నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదివారం తన కార్యాలయంలో పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని పలువురికి మంజూరైన రూ.5.86 లక్షల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడారు. పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకు సిఎం జగన్ ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రానటువంటి రోగాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. వైద్యం కోసం పేదవారు ఆస్తులను తాకట్టుపెట్టి వడ్డీకి తీసుకువచ్చి వైద్యం చేయించుకునే పరిస్థితి రాకూడదని సిఎం తన సహాయనిధి నుండి ఆదుకుంటున్నట్లు తెలిపారు. లబ్దిదారులు ఈ సందర్భంగా సిఎం జగన్‌కు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



**సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి**

# రైతులు ఈకెవైసి చేయించుకోవాలి.. జేసి

**వెల్దుర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క రైతు తాము పండించిన పంటను ఈకెవైసి చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలు సందర్శించిన ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతులకు అందాలంటే ప్రతి ఒక్క రైతు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ప్రతి ఏడాది ఏ ఏ పంటలు వేస్తున్నారు. ఎంత వేస్తున్నారు, ఏ ఏ ఇబ్బందులున్నాయో వివరించాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశముందన్నారు. ఎడిఎ జగదీశ్వరరెడ్డి, ఎఓ పుల్లారెడ్డి తదితరులున్నారు.



# దొంగల స్వైరవిహారం- మూడు వాహనాల చోరీ

**కారంపూడి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కారంపూడిలో దొంగలు స్వైరవిహారం చేసి మూడు ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఆర్యవైశ్య వీధిలో ఇంటిముందు పార్కింగ్ చేసిన పోలూరి శ్రీనివాసరావు, చిట్టిప్రోలు నరసింహారావు, జూజూల వీరాంజనేయులుకు చెందిన ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడ్డాయి. వాహనాలు కనబడటం లేదని బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి ముందు బైకులు పార్కింగ్ చేయాలంటే భయపడుతున్నారు. గతంలోనూ వాహనాలు చోరీకి పాల్పడిన సంఘటనలున్నాయి. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నా దొంగలు మాత్రం తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎస్ఐ రామాంజనేయులు వాహనాల చోరీ విషయం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# వినుకొండలో బీజేపీ బలోపేతానికి కృషి

**వినుకొండ, అక్టోబర్16, ప్రభాతవార్త:** బీజేపీ ప్రజాపోరు సమీక్షా సమావేశం విజయవాడ కార్యక్రమంలో ఈ పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌ను వినుకొండ నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి యార్లగడ్డ లెనిన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వినుకొండలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తూ పార్టీ విధి విధానాలను, సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



# నాగార్జున రెస్టారెంట్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు

**వినుకొండ, అక్టోబర్16, ప్రభాతవార్త:** స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని నాగార్జున బార్ అండ్ రెస్టారెంట్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ సంభవించింది. ఆదివారం సాయంత్రం రెస్టారెంట్‌లో ఉన్న టీవి షార్ట్‌సర్క్యూట్ వల్ల పర్నిచర్‌కు మంటలు వ్యాపించి దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే రెస్టారెంట్‌కు చేరుకొని మంటలను ఆప్పివేయడతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు వరకు ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపక అధికారులు శ్రీనివాసరావు తెలిపారు. సిబ్బంది రవికుమార్, ఎస్.కె మస్తాన్, భాషా ఉన్నారు.

# బాల్య వివాహాలు సమాజానికి చేటు

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరే. సామ్రాజ్యం**

**వినుకొండ, అక్టోబర్16, ప్రభాతవార్త:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షురాలు ఆరే. సామ్రాజ్యం అన్నారు. మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి అంజయ్య ఆదేశాల మేరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రమైన బాల్యం-భద్రమైన భారతదేశం అనే విషయంపై అవగాహన కార్యక్రమంలో కోర్టు ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు సామ్రాజ్యం మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు వల్ల భవిష్యత్ అంధకారమౌతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా బాల్య వివాహాలను అడ్డుకోవాలని పేర్కొన్నారు. కొవ్వొత్తులు వెలిగించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ పిఈటిఎస్అండ్ఎస్ఏపి పల్నాడు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**వినుకొండ, అక్టోబర్16, ప్రభాతవార్త:** ఏపీ పిఈటిఎస్ అండ్ ఎస్ఏపి అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యవర్గం ఎన్నిక పట్టణంలోని తారకరామా కళ్యాణమండపం నందు ఆదివారం జరిగింది. జిల్లాలోని



వ్యాయామోపాధ్యాయులందరూ పాల్గొనారు. జిల్లా ఎన్నికల సమన్వయకర్త సిహెచ్ వినయ్‌కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా పి. ఖాదర్, సెక్రటరీగా బి.ఐ సువర్ణరాజు, ట్రెజరర్ సిహెచ్ చిన్న రత్తయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులను కార్యక్రమంలో పాల్గొన్న పి. కరిముల్లారావు, అశోక్‌కుమార్, పి. యలమంద, వై.వి చిరంజీవిరావు, శ్రీనివాసరావు, ఎం.వి సుబ్బారావు, ఆర్. రాధాకృష్ణమూర్తి తదితరులు అభినందించారు.

# కృష్ణమ్మ పరవళ్ళ ఘోషతో ఆలయంలో ఓంకార నాదంతో ఆలయ పరిసరాలు మార్మోగాయి

**అమరావతి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన పంచారామ ప్రథమ క్షేత్రమైన శ్రీబాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వరస్వామి వారి కొలువై ఉన్న క్రౌంచే గిరి పర్వతము, పూర్తిగా నీట మునిగింది. ఆలయం ప్రహరీకి ఆనుకొని కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. కృష్ణమ్మ పరవళ్ళ ఘోషతో ఆలయంలో ఓంకార నాదంతో ఆలయ పరిసరాలు ఆదివారం పులకించిపోయాయి. సుధీర ప్రాంతాల నుండి, స్థానిక ప్రజలు కృష్ణనది పలనాడు జిల్లా నుండి కృష్ణాజిల్లా వరకు కృష్ణమ్మ పలవాలేదు. ఆఖరికి ఈ దరికి కంటికి కనిపించినంత వరకు కృష్ణమ్మ నీరు కనిపించడంతో ప్రజల ఆనంద ఉత్సాహంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు నదీ ప్రవాహాన్ని త్రికించడానికి పెద్ద ఎత్తున తరలించారు. ఆలయంలో శ్రీబాల చాముండే సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రదోషకాలనందు ప్రతినిత్యం అందించే పంచ హారతులు పరమ పవిత్రంగా నేత్ర పరంగా నిర్వహించారు. గత కొద్ది రోజులుగా అమరావతి ప్రాంతంలో ఎగువ రాష్ట్రాల్లోనూ ఎగువ ప్రాంతాల్లో కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలకు డ్యామ్‌లన్నీ నిండి ప్రవాహాన్ని కిందకు వదలడంతో కృష్ణమ్మ నూతన ఉత్సాహంతో పరుగులు పెడుతుంది.



# గడపగడపకు మన ప్రభుత్వం

**అచ్చంపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం అచ్చంపేట మండలంలోని మాదిపాడు గ్రామంలో సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పర్యటిస్తారు. అలాగే 18, 19 తేదీలు మంగళవారం, బుధవారం మాదిపాడు గ్రామంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిజేశాయి.

# త్రాగునీరు వృధా...మరమ్మత్తులకు నోచుకోని పైపులైను

**పెదకూరపాడు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ఎదురు పంచాయితీ పైపులైను లీకై త్రాగునీరు వృధా అవుతున్న సందర్భం ఆదివారం నెలకొంది. పైపులైన్‌కు రంధ్రం పడటంతో నీళ్ళు రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. మంచినీరు వృధా అవ్వడంతో స్థానిక ప్రజలు విలవిలలాడుతున్నారు. పంచాయితీ అధికారులు వెంటనే స్పందించి పైపులైన్‌కు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పవన్‌కళ్యాణ్ విశాఖ పర్యటన వెనుక చంద్రబాబు హస్తం

**ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్రలో ప్రజల మధ్య ఆందోళనలు రేకెత్తించేందుకు పవన్‌కళ్యాణ్‌ను వైజాగ్ పంపారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే హఠాత్తుగా పవన్‌కళ్యాణ్ అక్కడకు వెళ్ళాల్సిన అవసరం ఏమి వచ్చిందన్నారు. ప్రజలచే నిర్వహించబడిన విజయవంతమైన కార్యక్రమం నుండి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్ళించేందుకు జనసేన ఇటువంటి రాజకీయాలు చేసిందన్నారు. చివరకు మంత్రులపై సైతం దాడి చేసే దుర్మార్గానికి పాల్పడటం దారుణమన్నారు. పవన్ తనపని తాను చేసుకుంటే మంచిదన్నారు. చంద్రబాబు, జనసేన మరో వంద మందితో కలిసి వచ్చినా సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రెండవసారి ప్రజలు ముఖ్యమంత్రిని చేసుకుంటారన్నారు. శాంతిభద్రతల సమస్యలను సృష్టించడం సరికాదని, పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశంపార్టీ మినీమహానాడుకు ప్రజా మద్దతు లేకపోవడంతో రెండు సార్లు వాయిదా వేసుకున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఎద్దేవ చేశారు.

# కార్యకర్తలకు తెదేపా ఎప్పుడూ అండగా ఉంటుంది

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, అక్టోబరు16, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అంటే ఒకేమాట ఒకేబాట ఐక్యతగా సాగాల్సిన అవసరం నాయకులు, కార్యకర్తలపై ఉందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం నరసరావుపేటలో జరిగిని జిల్లా టిడిపి విస్తృతస్ధాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ అందరూ సమిష్టి కృషితోనే 2024



ఎన్నికలలో విజయం సాధించగలమని ఈ సందర్బంగా తెలిపారు. రాష్టంలో విస్తారంగా కురుస్తున్న అకాల వర్షాలవలన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ముఖ్యంగా ప్రత్తి, మిర్చి వాణిజ్యపంటలు వేసిన రైతులు పూర్తిగా నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మూడు రాజధానులు విశాఖ గర్జనసభ విఫలం కావటంతో ఆనెపం జనసేన సైనికులమీద వేసారన్నారు. విషయాన్ని పక్కదారి పట్టించారు. వారిని రెచ్చగొట్టి దాడులు చేశారంటూ అక్రమకేసులు పెట్టటాన్ని ప్రత్తిపాటి ఖండించారు. అధికారపార్టీ అరాచకాలపై పోరాడుతున్న ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులపైన, కార్యకర్తలు అందరిపైనా ఆక్రమకేసులు పెడుతున్నారని వీటన్నింటిని న్యాయస్ధానాలనలో ఎదుర్కొంటామని ప్రత్తిపాటి తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలలో స్పష్టమైన వ్యతిరేకత కనపడుతుందని రాబోయే ఎన్నికలలో ఓటమి ఖాయమని తేలడంతో ముఖ్యమంత్రి ఓటర్లజాబితాలలో తెలుగుదేశం పార్టీ ఓట్లను తొలగించడమేకాకుండా దొంగ ఓట్లను చేర్పించే దుశ్చర్యలకు పూనుకున్నాడని ప్రత్తిపాటి ఆరోపించారు. వీటన్నింటిపైనా టిడిపి శ్రేణులు అప్రమత్తమై ఎదుర్కొనటానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా పరిధిలోని టిడిపి నాయకులు జివి ఆంజనేయలు, డాక్టర్‌చదలవాడ అరవిందబాబు, యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, బ్రహ్మారెడ్డి, ఎడునియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

# మద్దాలిబాబు భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, అక్టోబరు16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండల సీనియర్ టిడిపి నాయకులు కావూరు గ్రామానికి చెందిన మద్దాలి బాబు శనివారం రాత్రి గుండెపోటుతో అకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతిపట్ల మాజీమంత్రి, రాష్ట టిడిపి ఉపాధ్యక్షులు ప్రతి_పాటి పుల్లారావు తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు. కాగా బాబు భౌతికకాయానికి పట్టణంలోని సంతబజారులో ఉన్న గాయత్రి అపార్ట్‌మెంట్ వద్ద సందర్శించి నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్‌నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా మద్దాలిబాబు భౌతికకాయాన్ని సందర్శించినవారిలో జిడిసిసిబి మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, నాతాని ఉమామహేశ్వరరావు, పఠాన్ సమద్‌ఖాన్, తేళ్ల సుబ్బారావు, ఇనగంటి జగదీష్‌బాబు, ముద్దన నాగేశ్వరరావు, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కందిమళ్ల రఘురామారావు, తేలప్రోలు వీరయ్యచౌదరి, టిడిపి మహిళానాయకులు, టిడిపి కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లెక్సీలు వాడటం నిషేదం

## : మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు



**చిలకలూరిపేట, అక్టోబరు16, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యానర్లను నిషేదించిన నేపద్యంలో పురపాలక సంఘ పరిధిలోని షాపుల యజమానులు, వినియోగదారులు ఇకమీదట ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లెక్సిలు వాడటం నిషేదించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, ఆదివారం తెలిపారు. ఇకమీదట వాటి స్దానంలో క్లాత్ బ్యానర్లను మాత్రమే వాడాలని, వాటిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని ఆయన వివరించారు. పట్టణాన్ని ప్లాసి ్టక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. పట్టణ ప్రజలు పర్యావరణ పరిరక్షణకోసం, భావితరాల బంగారు భవిష్యత్‌కోసం పురపాలక సంఘానికి తమ వంతు సహకారం అందించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఉత్తర్వులు అతిక్రమించిన వారికి జరిమాన తప్పదని హెచ్చరించారు.

# అక్రమ కేసులను నిరసిస్తూ రాస్తారోకో

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు16, ప్రభాతవార్త:** విశాఖపట్టణంలో పవన్‌కళ్యాణ్‌కు, జనసేన పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేక జనసేన పార్టీనాయకులపై ప్రభుత ్వం పోలీసుల చేత అక్రమకేసులు



అక్రమ కేసులను నిరసిస్తూ యన్‌ఆర్‌టి సెంటర్‌వద్ద రాస్తారోకో చేస్తున్న జనసేన నాయకులు

పెట్టించటాన్ని నిరసిస్తూ పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్బంగా జనసేన ఉమ్మడి గుంటూరుజిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన విశాఖ గర్జన విఫలం కావటంతో ఆ అక్కసుతో జనసేన పార్టీ ర్యాలీని అడ్డుకోవటమే కాకుండా జనసేన నాయకులపై అక్రమకేసులు పెట్టిరని ఆరోపించారు. అరెస్ట్ అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేకపోతే రాష్ట వ్యాప్తంగా జనసైనికులు ఆందోళనకు సిద్దమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, గళ్లా వెంకట్రావు, లీలాకిషోర్, స్టీల్ అంజి, రామారావు, యోబు, సాంబశివరావు, వెంకటస్వామి, కరిముల్లా, సూర్య, సాయి, పెద్దింటి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహలను నివారించాల్సిన భాద్యత మనందరిపై ఉంది

## : న్యాయమూర్తి వి సత్యలక్ష్మీ ప్రసన్న

**చిలకలూరిపేట, అక్టోబరు16, ప్రభాతవార్త:** బాల్య వివాహలను నివారించాల్సిన భాద్యత మనందరిపై ఉందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి సత్యలక్ష్మి ప్రసన్న అన్నారు. ఆదివారం




ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో కొవ్వొత్తులతో బాల్యవివాహలు వద్దుఅని నిరసన ప్రదర్శనను న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్స్ చేశారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జివిహెచ్‌యస్ ప్రసాద్, ఎపిపి చిట్టిబాబు, న్యాయవాదులు పోతుల వెంకట్, పుల్లగూర జాన్, తోట రామాంజనేయులు, ఆర్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్లలో సచివాలయం ఆకస్మికంగా తనిఖీ



**నాదెండ్ల, అక్టోబరు16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో ఒకటవ సచివాలయాన్ని నరసరావుపేట ఆర్‌డిఒ శేషిరెడ్డి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్బంగా సచివాలయ పరిధిలో రైతులకు సంబందించి ఈకెవైసీలను పూర్తిచేశారా లేదా అని కార్యదర్శుల ను ప్రశ్నించారు. వాటిని ఎంతవరకు అయిందో పరిశీలించారు. ఆ తదుపరి వాటికి సంబందించి పలు సూచనలను వార్డు కార్యదర్శులకు వీఆర్‌ఒలకు చేశారు. ఈ కార్యక్రమంలో స్దానిక తహసిల్దార్ ఎవి రమణ, వ్యవసాయశాఖ అధికారి, ఉద్యావనశాఖాధికారి పాల్గొన్నారు.

# ఆటోను ఢీకున్న కారు..

## ముగ్గురికి తీవ్రగాయాలు..ఇద్దరికి స్వల్పగాయాలు

**యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని తిరుమలా అయిల్ మిల్లు వద్ద జాతీయ రహదారిపై ప్యాసింజర్ అటోను కారు ఢీకున్న సంఘటన



ప్రమాదంలో గాయపడిన మిల్లు కార్మికులు

అదివారం సాయంత్ర సమయంలో చోటుచేసుకుంది. సంఘటన స్దలంలో స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలా అయిల్ మిల్లు కార్మికులు ముగ్గురు చిలకలూరిపేట వెళ్లుటకు అటోఎక్కి అటో బయలు దేరి వెళుతూ ఉండగా వెనుక నుండి వేగంగా కారు ఢీకొనటం అటో డివైడర్‌పై పడిందని, ఇందులో మిల్లు కార్మికులు ముగ్గురు కాగా ఒక మహిళ మరో యువకుడు ఉన్నారని, ఇందులో ప్రదానంగా మిల్లు కార్మికులకు తీవ్రగాయాలు కాగా రహదారి అంబులెన్స్ వచ్చి గుంటూరు జీజీ హెచ్‌కు తరలించగా మిగిలిన వారిని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు. అయితే దెబ్బలు తగిలిన ఇద్దరు ఎక్కడి వారన్నది తెలియదని అంటున్నారు. స్దానికులు అటోను ఢీకోని వెళుతున్న కారును వెంటబడగా కొద్దిగ ముందుకు వెళ్లి అపటం జరిగిందని, కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని అంటున్నారు. వెంటనే స్దానిక పోలీసులకు సమాచారం అందించి స్టేషన్‌కు తరలించటం జరిగిందన్నారు.

# ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ త్రైవార్షిక సమావేశం

**విజయవాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ విజయవాడ యూనిట్ త్రైవార్షిక సమావేశాన్ని హోటల్ మినర్వా గ్రాండ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏఐపిఎన్‌బిఓఏ నుంచి కేంద్ర నాయకులు కామ్రేడ్ దిలీప్ సాహో జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రవిచంద్రన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కుమార్ కోశాధికారి ఉదయ్‌కుమార్, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ, శివమోహన్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ తెలంగాణ కామ్రేడ్ జి వెంకన్న జోనల్ సెక్రటరీ పిఎన్‌బిఎస్‌సిఎస్‌టిఈడబ్లుఏ, వైవి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఏఐబిఓసిలు సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిధిగా జనాబ్ మహ్మద్ మక్సూద్ ఆలీ సాహెబ్, జోనల్ మేనేజర్, ప్రారంభించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ కార్పొరేట్ లక్ష్యాలు, ఆవశ్యకత గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. రుణ వసూళ్ల ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. అధికారులు తమ విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన నొక్కి చెప్పారు. ఇందులో భాగంగా కామ్రేడ్ దిలీప్ సాహ్ బ్యాంక్ బదావ్ ఆందోళనలో భాగంగా జాతీయ బా ్యంకుల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. వివిధ నిరసన చర్యల అమలు ద్వారా ఇప్పటివరకు పాక్షికంగా విజయవంతమయ్యామని ప్రైవేటీకరించే చర్య అటకెక్కింది కానీ సమస్య పూర్తిగా మూసివేయబడలేదు అని సభాముఖంగా తెలిపారు. కావున అధికారులందరూ ప్రైవేటీకరణ విధానం ద్వారా జరగబోయే నష్టాన్ని ప్రజల వద్దకు చేర్చి ప్రజలను చైతన్యవంతులుగా చేయవలసినదిగా పిలుపునిచ్చారు. వై వి సత్యనారయణ ఏఐబిఓసి సెక్రటరీ ప్రసంగిస్తూ ప్రభుత్వం తమ ప్రాయోజిత పథకాల అమలు కోసం ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల సేవలను ఉపయోగించుకుంటుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వ రంగ బ్యాంకులు వెన్ను దన్నుగా నిలుస్తున్నాయి ప్రధానమంత్రి జన్‌ధన్ ఖాతాలను గమనించినట్లుయితే జూన్ 1922 నాటిక మొత్తం 45, 72 కోట్ల లబ్ది దారులలో 36,02 కోట్ల లబ్ధిదారులు (78.79/) ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి 8.40 కోట్ల లబ్దిదారులు గ్రామీణ బా ్యంకుల నుంచి లబ్ది పొందియున్నారు. ప్రైవేట్ బ్యాంకులు ద్వారా ఏ ఉద్దేశంతో బ్యాంకుల జాతీయకరణ జరిగిందో దానిని విస్మరించడం అవుతుంది బడుగు బలహీన వర్గాలు ఆర్దికంగా వెనుకబడిన వర్గాల చేయూత సమసిపోతుందని, బ్యాంకులు జాతీయకరణ ప్రాముఖ్యత గురించి సభాముఖంగా తెలియజేశారు. ఈ సదస్సులో సర్కిల్ నాయకులు కామ్రేడ్ షేక్ గౌస్, ప్రెసిడెంట్ పగడాల నారయ్య, సర్కిల్ సెక్రటరీ ఏజిఎస్ ఏపీ కె చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ వి సుమన్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ ధోని శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శి బి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి బి హరికృష్ణ, కోశాధికారి ఎస్ సుబ్రహ్మణ్యం ఉపకోశాధికారి కె వెంకటేశ్వరరావు కోట నరేష్, జయచంద్రారెడ్డి, సభ్యుడు జి కిరణ్ కుమార్, బాలరెడ్డెమ్మ, సభ్యురాలు ప్రముఖులు సర్కిల్ నాయకులు విశ్రాంత సోదరులు, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తారంగా వర్షాలు.. పొంగిపొర్లుతున్న వాగులు

**కారంపూడి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఆదివారం కురిసిన వర్షానికి చింతపల్లి.. చినగార్లపాడు గ్రామాల సమీపంలోని బ్రిడ్జి కొట్టుకుపోయి గ్రామాల వారికి రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అల్పపీడనం కారణంగా గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు జలకళను సంతరించుకున్నాయి. మండల కేంద్రమైన కారంపూడిలో రోడ్ల పైనే వర్షపునీరు నిల్వ చేరింది. గ్రామాలలో వీధులు చిత్తడిమయంగా మారాయి. పెద్ద



కొదమగుండ్ల.. రెడ్డిపాలెం గ్రామాల సమీపంలో పొలాల్లో కురిసిన వర్షానికి బ్రిడ్జిపైనే పారుతుంది. ఎడతెరిపిలేని వర్షంతో రైతులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. చేతికి వచ్చిన పత్తి పంట నీట మునగటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

# కృష్ణమ్మకు భారీ వరద... ఆందోళన చెందుతున్న లంకవాసులు

**కొల్లిపర, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు ఆదివారం సాయంత్రానికి 5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. దీంతో మండలంలోని లంక గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటల్లోకీ నీరు చేరుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. వల్లభాపురం సమీపంలో





నీటమునిగిన కంద పంట, అరటితోటలో చేరిన వరద నీరు

ఉన్న స్లూయిజ్ వద్ద వరద నీరు చేరటంతో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణనదిలో నీటి మట్టం పెరుగుతుండటంతో వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర, కొత్తూరు లంక, అన్నవరం లంక గ్రామాల పరిధిలో నది ఒడ్డున పల్లపు ప్రాంతాల్లో సాగు చేసిన పసుపు, కంద, అరటి, మినుము పంటల్లోకి వరద నీరు చేరుతుండటంతో పంటలు ఎక్కడ దెబ్బతింటాయోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో తహశీల్ధార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎస్ఐ రవీంద్రరెడ్డి ఎప్పటికప్పుడు వరద ఉదృతిని పరిశీలిస్తున్నారు. లంక వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇస్తున్నారు. పడవ నడిపే జాలర్లు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

**కొల్లూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ముంపు ఉన్న లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్ జూమ్ మీటింగ్‌లో అధికారులకు సూచించారు. ఆదివారం కొల్లూరు మండలంలోని వరద ఉదృతిని లంక గ్రామాల పరిస్థితిని రేపల్లె ఆర్‌డిఓ పార్ధసారధి, డిఎస్‌ఓ విలియమ్స్‌లు జూమ్ మీటింగ్‌లో కలెక్టర్‌కు చూపిస్తూ వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరద ముంపు ఉన్న లంక గ్రామాలలో విఆర్‌ఓలు ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించాన్నారు. ముంపుకు గురయ్యే లంక గ్రామాల ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని, నీటి పారుదల శాఖ అదికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అనుకూలంగా స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు, ఆర్‌సి ఎఇ సురేష్‌కుమార్‌లు పరిశీలించారు. గండ్లు పడి తెగే పరిస్థితి ఉంటుందేమోనని ఇసుక మూటలను సిద్దం చేశారు. ఈ జూమ్ మీటింగ్‌లో కొల్లూరు తహశీల్ధార్ ఎ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సత్యనారాయణరావు తదితరులున్నారు.



జూమ్ మీటింగ్‌లో కలెక్టర్‌కు వరద ఉదృతిని వివరిస్తున్న ఆర్‌డిఓ , అధికారులు

# గ్రామాలను ముంచెత్తిన వరద నీరు..

## రాక పోకలకు అంతరాయం..

**గురజాల, అక్డోబరు 16, ప్రభాతవార్త,** గత పదిహేను రోజులుగా కురుస్తున్న వానలకు గురజాల మండలంలో ప్రతి గ్రామంలో వరద నీరు ఏరులై పారిఇళ్లల్లో కి, రోడ్లపై నీరు చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అదివారం కురిసిన వానలకు పల్లెగుంత గ్రామంలో రోడ్లపై, ఇళ్లలోకి నీరు చేరడంతో గ్రామాల ప్రజలు బయటికి రాక లేక ప్రవహిస్తున్న నీరు దానికి తోడు మురికి నీరు రోడ్ల పై చేరడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. పల్లెగుంత నుండి వాహనాల రాకపోకలు గురజాలకు వచ్చే వారికి అంతరాయం ఏర్పడింది. అండర్ రైల్వే బ్రిడ్జి క్రింద పది అడుగులు వరకు నీరు ప్రమహించడంతో ట్రక్కు తోవచ్చే ట్రాక్టరు నీటి లో మునిగిపోవడం జరిగింది. గతంలో గురజాల కు వరద వచ్చినప్పుడు నీటి ప్రవాహం ఉండే విధంగా అదివారం కురిసిన వానలకురైల్వే బ్రిడ్జి క్రింద



పల్లెగుంత గ్రామంలో రోడ్లపై చేరిన వరద నీరు

నీటి ప్రవాహం ఉదృతంగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**దైద గ్రామంలో ...**దైద గ్రామంలో ఏస్సీ కాలనీలో అదివారం కురిసిన వానలకు ఎధావిధిగా కాలనీలో రెండవరోజు కూడా కాలనీలో నీటి ప్రవాహం ఏర్పడింది. సరియైన సైడు కాలువలు లేక మురికి నీరు పోయే పరిస్దితి లేక ఏస్సీ కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు. కనీసం ప్రజా ప్రతినిధులు ,పాలకులు, ప్రభుత్వ అధికారులు వచ్చి చూసిన సంధర్భం లేదని కాలనీ వాసులు మండిపడ్డారు. ఓట్ల కోసం వచ్చి అడుగుతారూ గాని ఎస్సీ కాలనీ ప్రక్కన ఉన్న మురికి వాగు నీరు పోయే విధంగా చర్యలు చేపట్టడం లేదని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. అన్ని గ్రామాలలో కాలువలు పూడిపోయి రోడ్లపై నీరు ప్రవహించి రోడ్లు అధ్వాన్నం మారి వాహనచోదకులు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. నిల్వ ఉన్న నీరు వద్ద దోమలు చేరి అంటురోగాలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడిన సందర్బాలు అనేకం. అధికారులు వానలకు గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగహన కల్పించడం పై విఫలమైనారని విమర్శఉన్నాయి.

**రైతులకు నిరాశే..అదుకోవాలని విన్నపం..** పదిహేను రోజులుగా కురుస్తున్న వానాలకు రైతులకు, కూలీలకు, నిరాశే ఏర్పడిందని చెప్పవచ్చు. పంటలు పండే పరిస్దితి ఉందో లేదో అనే నిరుత్సాహంతో రైతులు బాధపడుతున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట పోలాలపై వచ్చే సమస్యలకు అవగహన కల్పించడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. కనీసం పంట పోలాలను చూసి వచ్చే సంధర్భం కూడా అధికారులకు సమయం లేదా అనే మాటలు ప్రజల నుండి ఉత్పన్నమవుతున్నాయి. రైతులను అదుకోవాలని వారు కోరుతున్నారు. ఇక నైనా ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు, వాటికి తోడు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, గ్రామాల అభివృద్ధికి కల్పించే నిధులులను గ్రామాలకు ప్రభుత్వం ఎక్కువ నిధులు అందిస్తున్న గ్రామాలలో అభివృద్ధి ఎక్కడి వేసిన గోంగడి అక్కడే అన్న చందనంగా ఉందని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.

# అకాల వరద ముప్పుకు కుదేలు అయిన రైతులు

## ..కష్టమంతా గంగపాలు..లబోదిబో మంటున్న అన్నదాత

**యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త : అ**రుగాలం కష్టపడి పండించే పంట రైతు చేతులలోకి వచ్చేసరికి వారికిఏదోరకమైన ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయి గత అరేడు సంవత్సరాల నుండి ఇదే తంతు. అన్నింటిని జయించి పండించిన చివరికి వారికి సకాలంలో సరిఅయిన గిట్టుబాటు ధరలు లేక అప్పుడూ ఇబ్బందులు తప్పటంలేదని అంటున్నారు రైతులు. మండలంలోని అన్ని గ్రామాలలోని రైతుల పరిస్తితి ఇంచు మించు ఒకే విధంగా ఉంది. ఇందులో ఎక్కువగా దెబ్బతిన్న గ్రామాలలో దింతెనపాడు, సొలస, లింగారావుపాలెం గ్రామాలు నక్కవాగు ప్రవాహం వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. మిగిలిన గ్రామాలలో అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో ఉన్న పొలాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. ఏపుగా పెరిగిన ప్రత్తి పంట మాత్రం పూర్తిగా పూత, పిందె రాలిపోయి ఉందని, మొక్కకు ఉన్న అడుగు కాపు మొత్తం పూర్తిగా కుళ్ళిపోయి ఉందని అంటున్నారు. ఇప్పటివరకు నానాతంటాలు పడి అప్పులుచేసి పంటలను కాపాడుకున్నామని, అదికాస్తా పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని విలవిలలాడుతున్నారు. వరదల ఉదృతికి రోడ్లు, చెరువులు, కుంటలు తెగిపోయాయి. కనీసం అధికారులు పంటల వివరాలు, నష్టాన్ని పరిశీలిస్తామని ఇప్పటివరకు రాలేదని, రైతులను అదుకోవాలన్నారు. ఒక ప్రక్క నీటిలో ఉన్న పంటలను కాపాడుకుందామని అనుకున్న తరుణంలో మరలా అదివారం ఉదయం నుండి ఒక్కసారిగా కారుమబ్బులు కమ్మి భారీ వర్ష పడిందని, ఎప్పుడు పడితే అప్పుడు వర్షం పడటంతో ఉన్న నీరు బయటకు పోకముందే మరలా నీరు చేరటం వల్ల పంటలు అసలు దేనికి పనికిరావని అంటున్నారు. దీనికి తోడు వాతావరణ శాఖా అధికారులు ఈనెల 24,25వ తేదీలలో భారీ వర్షాలు పడతాయని తెలపటంతో పంటలపై అశలు వదులుకోవల్సిన పరిస్తితులు నెలకొని ఉన్నాయని అంటున్నారు. ఇప్పటి వరకు పెట్టుబడులు పెట్టటమేగాని పంట చేతికందిన పాపాన పోలేదని వాపోతున్నారు.

# కరోనా వ్యాక్సిన్ నిధులు 85% వెనక్కి



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** కరోనా వ్యాక్సినేషన్ పూర్తిస్థాయిలో జరుగుతుండటంతో ప్రభుత్వం కొత్తగా వ్యాక్సిన్లు కొనుగోలుచేయవద్దని నిర్ణయించుకుంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఈమేరకు కొత్తగా వ్యాక్సిన్లు కొనుగోలుచేయకూడదని నిర్ణయించింది. అంతేకాకుండా కొనుగోలుకు సంబంధించి కేటాయించిన 4237 కోట్ల రూపాయలను ప్రభుత్వానికే బదలాయిస్తోంది. 2022:23 బడ్జెట్‌లో ఈ నిధులను కేటాయించారు. సుమారు 85శాతం నిధులను ఆర్థికశాఖకు అప్పగిస్తోంది. సుమారు 1.8 కోట్ల డోసులు ఇప్పటికీ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలవద్ద ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొనసాగించేందుకు ఈడోసులు మరో ఆరునెలలపాటు కొనసాగించవచ్చని ఆరోగ్యశాఖ అంచనావేసింది. కొవిడ్ వైరస్ భయాందోళనలు తొలగిపోవడంతో ప్రజల్లోకూడా వ్యాక్సినేషన్‌పట్ల అశ్రద్ధపెరుగుతోంది. దీనితో టీకాలు కూడా తగ్గాయి. ప్రభుత్వ నిల్వలు కరిగిపోయినా మార్కెట్‌లోకొవిడ్ వ్యాక్సిన్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఇకపై ఎలాంటి వ్యాక్సిన్‌కొనుగోళ్లుచేయాలన్నా బడ్జెట్‌కేటాయింపులుచేయాల్సి ఉంటుంది. ఆరునెలల తర్వాత అప్పటిపరిస్థితులనుబట్టి మళ్లీ నిర్ణయం తీసుకోవచ్చని ఆరోగ్యశాఖ భావించింది. గత ఏడాది జనవరి 16వ తేదీ ప్రారంభించిన తర్వాత ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు ఉచితంగానే వ్యాక్సిన్‌డోసులు సరఫరాచేసింది. అలాగే 75 రోజులపాటు కొవిడ్ వ్యాక్సిన్ బూస్టర్‌డోసులను కూడా కొనసాగించింది. ఐదువేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే వ్యాక్సినేషన్ మొత్తంజరిగినా కొనుగోళ్లుచేసినా కూడా 4237.14 కోట్లు మిగిలింది. ఈమొత్తం ఇపుడు ఆర్థిక శాఖకు బదలాయిస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకూ దేశంలో మొత్తం 219.32 కోట్లడోసులు టీకాలు వేసారు. 98శాతం భారత్‌లోనివయోజనులు కకనీసం ఒక్కడోసు అయినా తీసుకున్నారు. 92శాతం మంది పూర్తిగా రెండుడోసులు తీసుకున్నారు. 83.7శాతం మంది 15నుంచి 18 ఏళ్లవయసువారికి మొదటిడోసు ఇచ్చారు. 72శాతం మంది వీరిలో రెండుడోసులు తీసుకున్నారు. ఇక 12 నుంచి 14 ఏళ్లలోపువారికి 87.3శాతంమంది మొదటి డోసు తీసుకోగా 68.1శాతంమ ంది రెండు డోసులు తీసుకున్నారు.

మొత్తం 18ఏళ్లకుపైబడినవారిలో అర్హులైన టీకాలు తీసుకునేవారు 27శాతంగా ఉన్నట్లు తేలింది. వీరందరికీ ప్రికాషన్ డోసులువేసారు. వ్యాక్సినేషన్లలో గత ఏడాది అక్టోబరులో వందకోట్ల డోసుల టీకాలను దాటితే ఈ ఏడాదిజనవరి ఏడోతేదీనాటికి 150 కోట్లకు దాటింది. మొత్తం 200 కోట్ల డోసులు వేసిన రికార్డు జులై17వ తేదీనమోదుచేసింది.

**ఆర్థిక శాఖకు అప్పగిస్తున్న ఆరోగ్యశాఖ**
**రూ.4237 కోట్ల బడ్జెట్ నిధులు అప్పగింత**

# ఆకలి సూచీ నివేదికను తప్పు పట్టిన కేంద్రం
## ప్రామాణికాలు పాటించలేదని మండిపాటు



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచ ఆకలి సూచి(జిహెచ్ఐ) తాజా నివేదికను భారత్ తప్పుపట్టింది. తమ దేశానికి కళంకం తెచ్చేలా నివేదిక ఉందని వ్యాఖ్యానించింది. ఆకలిని సరైన ప్రామాణిక సూచీలతో లెక్కించలేదని విమర్శించింది. ఈమేరకు కేంద్ర మహిళా,శిశు సంక్షేమశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆకలి సూచీలో భారత్‌కు ప్రపంచంలో 107వ స్థానం ఇస్తూ శనివారం నివేదిక వెల్లడైన విషయం తెలిసిందే. జిహెచ్ఐ పరిగణనలోకి తీసుకున్న నాలుగు అంశాల్లో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవేనని, దానిని జనాభా మొత్తానికి ఎలా ఆపాదిస్తారని కేంద్రం ప్రశ్నించింది. నాలుగో అంశమైన పోషకాహారం లెక్కింపులోనూ ప్రామాణికత పాటించలేదని పేర్కొన్నది. పోషకాహారలోపాన్ని లెక్కించేందుకు 3000మందిపై శాంపిల్ సర్వే చేశారు. 8 ప్రశ్నలకు అభిప్రాయాలు కోరారు. భారత్‌లాంటి పెద్ద దేశాన్ని ఇంత చిన్న శాంపిల్ ద్వారా అంచనా వేయడం ఎలా సాధ్యమని కేంద్రం ప్రశ్నించింది. ఇది అశాస్త్రీయం, అహేతుకమని విమర్శించింది. ఆహార భద్రత కోసం, పోషకాహార లోపాల్ని సరిదిద్దడం కోసం తమ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తున్నదని కేంద్రం గుర్తు చేసింది. కొవిడ్ మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ పథకాన్ని ఈ ఏడాది డిసెంబర్ వరకూ పొడిగించినట్లు కేంద్రం పేర్కొన్నది. గతేడాది జిహెచ్ఐలో 116 దేశాలకు ర్యాంకులివ్వగా.. భారత్ 101వ స్థానంలో నిలిచింది. ఈసారి మరింత దిగజారి 107వ స్థానంలో(121 దేశాల్లో) నిలిచింది. మన దేశం కన్నా మెరుగైన స్థానాల్లో.. శ్రీలంక 64వ స్థానంలో, పాకిస్థాన్ 99వ స్థానంలో నిలవడం గమనార్హం.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కంటి శస్త్ర చికిత్స

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కంటిశస్త్రచికిత్సలుచేయించుకున్నారు. నగరంలోని ఆర్మీ ఆసుపత్రిలో ఆదివారం ఆమెకు కాటరాక్ట్ శస్త్రచికిత్సలుజరిగినట్లు రాష్ట్రపతిభవన్ ప్రతినిధులు తెలిపారు. శస్త్ర చికిత్స పూర్తి అయిందని, ఆమెను డిశ్చార్జిచేసారని వెల్లడించారు. 64 ఏళ్ల ద్రౌపది ముర్ము 15వ రాష్ట్రపతిగా గత జులై25వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. కాగా ఆదివారం ఆమె ఆర్మీ రీసెర్చి రిఫరల్ ఆసుపత్రికి వెళ్లి అక్కడే శస్త్రచికిత్స పూర్తిచేసుకున్నట్లు రాష్ట్రపతిభవన్ అధికారప్రకటన వెలువరించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారు.



### తైవాన్‌ను బలవంతంగానైనా మా దేశంలో కలిపేస్తాం
# చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ స్పష్టీకరణ

**బీజింగ్, అక్టోబరు16:** తైవాన్‌ను తమ దేశంలో బలవంతంగానైనా కలుపుకునేందుకు ఉన్న హక్కును వదులుకోబోమని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ స్పష్టం చేశారు. తైవాన్ విషయంలో అమెరికా తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాంకాంగ్‌పై స్పష్టమైన ఆధిపత్యం సాధించామని..దాంతో,ఆ ప్రాంతాన్ని ఆందోళనల నుంచి పరిపాలనవైపు మళ్లించామని జిన్‌పింగ్ గుర్తు చేశారు. చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి) 20వ జాతీయ మహాసభల్లో జిన్‌పింగ్ ప్రారంభోపన్యాసమిచ్చారు. గత ఐదేళ్లలో చైనా సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా జిన్‌పింగ్ వివరించారు. తైవాన్ అంశం చైనా ప్రజల సొంత వ్యవహారం, దానిపై చైనా ప్రజలే నిర్ణయం తీసుకుంటారని జిన్‌పింగ్ అన్నారు. తైవాన్ సార్వభౌమాధికార దేశమని అక్కడి కొద్దిమంది భావిస్తు న్నారు. కానీ, దానిని చైనా నుంచి విడిపోయిన రాష్ట్రంగానే తాము చూస్తున్నామని జిన్‌పింగ్ అన్నారు. పునరేకీకరణ కోసం శాంతియుతంగా ప్రయత్నిస్తాం. అయినా, బలప్రయోగ అస్త్రాన్ని విడిచిపెట్టలేమన్నారు. వేర్పాటు వాద శక్తులను అదుపులో పెట్టేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని జిన్‌పింగ్ తెలిపారు. తమ దేశ సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధిని కాపాడుకునేందుకు సైన్యాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చి దిద్దనున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు సాగే సిపిసి మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్‌ని వరుసగా మూడోసారి ఎన్నుకోనున్నారు. ప్రధాన మంత్రి లీ కెకియాంగ్‌తోపాటు సీనియర్ నాయకులందరూ తమ పదవులకు రాజీనామాలు చేస్తారు. వారి స్థానాల్లో కొత్తవారి నియామకం చేపడ్తారు. అధ్యక్షుడిగా జిన్‌పింగ్ జీవితకాలంపాటు కొనసాగేందుకు వీలుగా ఈ మహా సభల్లోనే నిర్ణయం తీసుకోనున్నారు.



# విజిలెన్స్ కేసులో పంజాబ్ మాజీ మంత్రి అరెస్టు

**చండీగఢ్, అక్టోబరు 16:** పంజాబ్ మాజీ మంత్రి బిజెపినేత సుందర్‌శామ్ అరోరాను రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో అధికారులు అరెస్టుచేసారు. తనపై విచారణలో తనపేరును క్లియర్‌చేసేందుకు తన అధికారికి రూ.50 లక్షలు లంచం ఇచ్చారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. మొహాలిలోని జిరాక్‌పూర్‌లో ముందురోజు రాత్రి అరోరా నగదును విజిలెన్స్ బ్యూరో అసిస్టెంట్ ఐజికి అప్పగించేందుకుప్రయత్నిస్తుండగా అరెస్టుచేసారు. మార్చిలో ఆప్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత అరెస్టయిన గత కాంగ్రెస్‌ప్రభుత్వంలోని మూడవ మాజీ మంత్రి కావడం విశేషం. గతంలో విజిలెన్స్ బ్యూరో మంత్రులు సాధుసింగ్ ధరమ్‌సోత్, భరత్‌భూషణ్ ఆషులను వేర్వేరు కేసుల్లో అరెస్టుచేసింది. ఆరోరా ఆదాయానికి మించిన ఆస్తులకేసుల్లో విచారణ ఎదుర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోపరిశ్రమల మంత్రిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఏడాదిజూన్‌లో అరోరా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలోచేరారు. పంజాబ్ విజిలెన్స్ బ్యూరో చీఫ్ డైరెక్టర్ వరిందర్‌కుమార్ మాట్లాడుతూ ఈకేసుల్లో తనకు సహాయం చేయడానికి విజిలెన్స్ అధికారికి రూ.50 లక్షలు లంచంగా అందించినందుకు అరోరాను అరెస్టుచేసినట్లు చెప్పారు. విచారణను పర్యవేక్షిస్తున్న ఎఐజి మనోఝ్మహన్‌కుమార్‌వర్మను సంప్రదించారని, విచారణలోతనపేరును క్లియర్‌చేయడానికి సాయం చేయమని చెప్పారని కుమార్‌చెప్పారు. కోటిరూపాయలు ఇస్తామనిమాజీ మంత్రి తెలిపినట్లు కుమార్‌చెప్పారు. మొదటి విడతగా 50 లక్షలు మిగిలిన మొత్తాన్ని తర్వాత ఇస్తానని చెప్పారని తెలిపారు. శర్మ తన సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడంతోకేసునమోదుచేసి అరోరాను అరెస్టుచేయడానికి వలవేసారు. 50 లక్షల నగదు ఉన్న బ్యాగ్‌ను ఇవ్వడానికి యత్నిస్తుండగా అరెస్టుచేసామని కుమార్ చెప్పారు. ఆయనపై అవినీతినిరోధకచట్టంలోని సెక్షన్లకిందకేసులునమోదుచేసారు. మొహాలిలోని ప్రత్యేకకోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. అమరీందర్‌సింగ్ నాయకత్వంలోన ఇప్రభుత్వంలతో అటవీ మంత్రిగా ఉన్న మాజీ మంత్రి ధరమ్‌సోత్ అవినీతికేసులోజూన్‌లో అరెస్టు అయ్యారు. చరణ్‌జిత్‌సింగ్ చన్నీ నేత1త్వంలతోన ఇప్రభుత్వంలో అటవీశాఖమంత్రిగాపనిచేసిన మాజీ మంత్రి సంగత్‌సింగ్ గిల్జియాన్‌పై ఇదే అవినీతికేసు కూడా నమోదయింది. ఆహారధాన్యల రవాణా కుటంభకోణంలోమాజీ ఆహారపౌరసరఫరాలమంత్రి అశు ఆగస్టులో అరెస్టు అయ్యారు.

# ప్రపంచదేశాల్లో 63 కోట్లమందికి కరోనావైరస్
## 65.71 లక్షలకు పెరిగిన మృతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రోజురోజుకూ నమోదవుతున్న కొత్తకేసులు ప్రత్యేకించి చిన్నదేశాలను కలవరపెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 62.98 కోట్లమందికి కరోనాసోకి 65.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,627 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.14 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,060 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 57.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7855 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.18 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు. మరో 9434 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.58 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 45.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనాకేసులు వెలుగులోకి రాగా 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 3.54 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,739 మంది చనిపోయారు. రికవరీల పరంగాచూస్తే 1.20 కోట్లమందికిపైగా నమోదు కాగా మరో 4,04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,282 మంది చని పోయారు.

రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,62,749 మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.

### గుండెపోటుతో చత్తీస్‌గఢ్
# డిప్యూటీ స్పీకర్ మృతి



**కాంకర్,(ఛత్తీస్‌ఘడ్), అక్టోబరు 16:** ఛత్తీస్‌ఘడ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోజ్‌సింగ్ మాండవి ఆదివారం గుండెపోటుతో మరణించారు. 58 ఏళ్ల మాండవికి ఆకస్మికంగా గుండెపోటురాగా పొరుగుననే ఉన్న ధామ్‌తరి పట్టణంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్సలో ఉండగా ఆదివారం ఉదయం మరణించినట్లు రాష్ట్రకాంగ్రెస్ ప్రచార ప్రతినిధి సుశీల్ ఆనంద్‌శుక్లాతెలిపారు. కంకేర్ జిల్లాలోని భానుప్రతాప్‌పూర్‌నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాండవి శనివారం రాత్రి జిల్లాలోని చర్మా ప్రాంతంలోని తన స్వగ్రామం అయిన నాథియా నవాగావ్‌లో బసచేసారు. తనకు ఛాతిలో అసౌకర్యంగా ఉందని ఫిర్యాదులుచేసిన తర్వాత ఆతడిని చరమలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆతనికి సపర్యలుచేసినా ఫలితం లేకపోయింది. అక్కడినుంచి దామర్తిపట్టణంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్సలో ఉండగానే తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా బస్తర్‌ప్రాంతంలో పార్టీకి ప్రముఖ గిరిజన నేతగా మాండవి గుర్తింపు పొందారు. 2000, 2003 మధ్య రాష్ట్రంలో అజిత్‌జోగి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో హోం జైళ్లశాఖ సహాయ మంత్రిగాపనిచేసారు.




# టివి నటి వైశాలి ఠక్కర్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** టివి నటి వైశాలి ఠక్కర్ ఆత్మహత్య చేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఆమె ఇంట్లోనే ఆమె విగతజీవిగా పడి ఉండటాన్ని తల్లితండ్రులు గుర్తించారు. 26 ఏళ్ల వైశాలి తన ఆత్మహత్యకు తన బాయ్‌ఫ్రెండ్ కారకుడని ఒక లేఖరాసినట్లు తెలుస్తోంది. తన మాజీ మిత్రుడు తనను పదేపదే వేధిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొందని ఇండోర్ ఎసిసపి ఎం రహమాన్ తెలిపారు. మృతురాలు పడి ఉన్న గదిలో ఈ నోట్‌ను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ససురాల్ సిమర్‌కా, యేరిస్తా క్యా కెహలాతా హై వంటి సీరియళ్లలోనటించిన ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఇండోర్‌తో తన తండ్రి, సోదరునితో కలిసి జీవిస్తోంది. అయితే ఆమె ఇలాంటి చర్యకు పాల్పడుతుందని ఊహించలేదని వారు తెలిపారు. ఇటీవలే ఆమె రక్షాబంధన్ సినిమాలో కూడా నటించింది. ఉజ్జయినిలోని మహిద్‌పూర్ ఆమె స్వస్థలం. ముంబయికి వెళ్లి ఆమె చిత్రరంగంలో కెరీర్ కోసం కృషిచేసింది. ఆ తర్వా తజైపూర్‌కు ఆ తర్వాత ఇండోర్‌లోని తేజాజి నగర్ పోలీస్‌స్టేషన్‌ప్రాంతంలోని సాయిబాగ్ కాలనీలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఏడాదికాలంగా ఆమె తమ్ముడు, తండ్రితో కలిసి ఉంటోంది. ఈ ఉదయం ఆమె గదినుంచి బయటకు రాకపోవడంతో ఆమె తండ్రి గదిలో వేలాడుతూ ఉన్నట్లు చూసి పోలీసులను పిలిపించారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నారు. పోస్టుమార్టంకోసం వమారాజా యశ్వంతరావ్ ఆసుపత్రికి తరలించారు. ఆమె మొబైల్‌ఫోన్, ఆమెరాసిన స్యూసైడ్‌నోట్‌తోపాటు కుటుంబ సభ్యుల నుంచి వాంగ్మూలాలను కూడా పోలీసులు సేకరించారు.

### రూపాయి విలువ పడిపోవడానికి భౌగోళిక, రాజకీయ
# ఉద్రిక్తతలు పెరగడమే కారణం
### స్పష్టంచేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ పడిపోవడానికి భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు పెరగడమే కారణమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. దీన్ని ఎదుర్కోవడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వాణిజ్య లోటు ప్రతిచోటా పెరుగుతోందని, దానిపై తాము దృష్టిసారించామన్నారు. ఇక దేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పూర్తి స్వతంత్రంగా పని చేస్తోందని ఆమె అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న నిర్మల వాషింగ్టన్ డిసిలో మీడియాతో మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టేందుకు కేంద్రం ఇడిని ఉపయోగిస్తుందా? అన్న ప్రశ్నకు స్పందించారు. ఇడి పూర్తి స్వతంత్ర సంస్థ అని స్పష్టం చేశారు. ఇడి నేరాలను అంచనా వేసి ముందుకెళుతుంది. పూర్తి స్వతంత్రంగా ఉంటుంది. పలు దర్యాప్తుల్లో గొప్పగా నిలిచిన సందర్భాలున్నాయి. అధికారుల చేతిలో తగిన ప్రాథమిక సాక్ష్యాలు దీనికి కారణం అని నిర్మల పేర్కొన్నారు. జి 20 దేశాలు, దాని ప్రాధాన్యతల గురించి కూడా నిర్మల మాట్లాడారు. మేము చాలా మంది జి20 సభ్యులతో ద్వైపాక్షిక చర్చలు జరిపాము. చాలా సవాళ్లు ఉన్న సమయంలో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటున్నాం. పాశ్చాత్య దేశాలు విద్యుత్తు కోసం బొగ్గును ఆశ్రయించాల్సి వస్తోంది అని అభిప్రాయపడ్డారు.



# హిజాబ్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌లో హోరెత్తిన నిరసనలు

**టెహ్రాన్, అక్టోబరు 16:** హిజబ్ వ్యతిరేక ఆందోళనలతో ఇరాన్‌నేల ఉద్రిక్తంగా మారింది. ఇరాన్‌వ్యాప్తంగా ప్రభుత్వం ఇంటర్నెట్‌సేవలునిలిపింపసింది. 22ఏళ్లకుర్దిష్ మహిళ మహసా అమీ మరణంతోమొదలైన నిరసనలు తీవ్రస్థాయికిచేరాయి. ఐదువారాలనుంచి ప్రజానిరసనలు కొనసాగుతున్నాయి. నిరసనకారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా వెనక్కి తగ్గడంలేదు. అమీని అదుపులోకి తీసుకున్న పోలీసులు తీవ్రంగా కొట్టి హింసిచ్చడంవల్లే మృతిచెందిందనిప్రజలు రోడ్డెక్కారు. హిజబ్‌ను మంటల్లోవేస్తూ కాలుస్తున్నారు. మహిళలు తమ జట్టుకత్తిరించుకుని నిరసనలు తెలుపుతున్నారు. తుపాకులు, ట్యాంకులు, బాణాసంచా ముల్లాహ్‌లు తప్పుకోవాలి అంటూ టెహ్రాన్‌లోని షరియతి టెక్నికల్ అండ్ ఒకేషనల్‌కళాశాలవద్ద హిజబ్‌ధరించకుండా అమ్మాయిలుచేస్తున్న నిరసన విడియోలో వైరల్ అవుతోంది. మతపెద్దల్లారా అక్కడినుంచి వెళ్లిపోండి అంటూ నిరసనమహిళలు నినాదాలుచేసారు. పశ్చిమటెహ్రాన్ హమేదాన్‌నగరంలోని ప్రముఖ ప్రాంతం రౌండ్ అబౌట్‌సమీపంలో అనేకమంది నిరసనకారులు చప్పట్లు కొడుతూ ఈలలు వేస్తూ భద్రతా దళాలపై తమచేతుల్లో ఉన్న వస్తువులను విసిరారు. వాయవ్య ఇరాన్‌నగరం అర్దబిల్‌లోనూ నిరసనలు మిన్నంటాయి. కుర్దిష్ ప్రావిన్సుల్లోని అమినీ సొంతపట్టణం సఖేజ్‌లో కూడా దుకాణదారులు తమ షాపులను మూసివేసి బంద్‌పాటించారు. అలాగే పశ్చిమ అజర్‌బైజార్‌లోని మహాబాద్‌లోకూడా నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# గుజరాత్‌లో ఆప్ అభ్యర్థుల ఐదో జాబితా



**అహ్మదాబాద్, అక్టోబరు 17:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకోసం 12 మంది అభ్యర్థులపేర్లను ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటించింది. ఆదివారం గుజరాత్‌కు సంబంధించినంతవరకూ ఆప్ ఐదో జాబితాను ప్రకటించింది. బుజ్‌నుంచి రాజేష్ పండోరియా, ఇదార్‌నుంచి జయంతిభాయ్ పర్ణమి, నికోల్‌నియోజకవర్గంనుంచి అశోక్ గజేరాలను పార్టీబరిలోకి దించింది. సబర్మతినుంచి జస్వంత్‌ఠాకూర్‌కు టికెట్ ఇస్తే టంకారానుంచి సంజయ్ భటస్నాకు టికెట్‌లభించింది. వల్జీభాయ్ మక్వానా, రాల్జీభాయ్ సోమాభాయ్ వాఘేలా, ఉదయ్‌సిన్హ్ చైహాన్‌లువరుసగా కొడినా, మహుద, మరియు బాలాసినోర్ నియోజకవర్గాలనుంచి పోటీలోఉన్నారు. మోర్వా హడాఫ్‌నుంచి బనాభాయ్ దామోర్, ఝులోద్‌నుంచి అనిల్ గరాసియాలు బరిలోకి దిగారు. దేడియా పాడ నియోజకవర్గంలో ఆప్ చైతర్ వాసవను రంగంలోకి దించింది. వ్యారానుంచి బిపిన్‌చౌదరి ఆప్ అభ్యర్థిగా పోటీకి దిగారు. గుజరాత్ ఎన్నికలకోసం ఆప్ ఇప్పటివరకూ 53 మంది అభ్యర్థులపేర్లనుప్రకటించింది. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్నాయి. గత 24 ఏళ్లుగా గుజరాత్‌లో బిజెపి అధికారంలో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా 12 ఏళ్ల 227 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆయనకంటేముందు కేశూభాయ్‌పటేల్ 216 రోజులు రాష్ట్రానికి సిఎంగా కొనసాగారు. మోదీ తర్వాత ఆనందిబెన్‌పటేల్, విజయ్‌రూపాని, ప్రస్తుతసిఎం భూపేంద్రపటేల్‌లు సిఎంలుగా పనిచేసారు. గత ఎన్నికలతరహాలో కాకుండా ఈ ఏడాది ఆమ్ ఆద్మీపార్టీ కూడా ఢిల్లీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ నేతృత్వంలో పూర్తి శక్తితో ఎన్నికల గోదాలోకి దిగింది. ఇక ముక్కోణపు పోటీ తప్పదని తెలుస్తోంది. 2023 ఫిబ్రవరి 18వ తేదీతో గుజరాత్ అసెంబ్లీ పదవీకాలం పూర్తవుతుంది.

### ఒక్కరోజులో కరోనా కేసులు 2385, మృతులు 5
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,28,828


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2385 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,28,828కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,73,308 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,895కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,259కి చేరగా,79,76,070మంది వరకు కోలుకున్నారు.

1,48,371మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,16,672కి చేరింది.అందులో 67,40,564మంది కోలుకున్నారు.71,306మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,705కి చేరింది.అందులో 40,23,479మంది కోలుకున్నారు.40,292మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,88,734కి చేరింది.అందులో 35,46,524మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# కార్యకర్తలపై మంత్రి అసహనం

**లక్నో, అక్టోబరు 16:** బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఒకరు కార్యకర్తలపై అసహనంతో మైకును వారిపైకి విసిరేసారు. శనివారం మౌలో కార్యకర్తలతో బిజెప ఇసమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖమంత్రి సంజయ్‌నిషాద్ మాట్లాడుతుండగా బిజెపి కార్యకర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నారు. అది గమనించిన మంత్రి నంజయ్ నిషాద్ అసహనం వ్యక్తం చేసారు. నువ్వు నాకంటే పెద్ద రాజకీయ నాయకుడివైతే మాట్లాడు. లేకపోతే విను అంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తూమైక్‌ను విసిరేసారు. దానితో పార్టీ కార్యకర్తలునేతలు షాక్ అయ్యారు. మళ్లీ మంత్రి మాట్లాడుతూ మీరు ఉన్నతస్థాయి రాజకీయ నాయకులా అని ప్రశ్నించారు. తానుప్రసంగిస్తున్నపుడు వినకుండా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తర్వాత కార్యకర్తలనుంచి లేచి వచ్చిన స్థానికనాయకులు వేదికపై మంత్రికి నచ్చచెప్పి మళీన లమైక్ ఇచ్చారు. అయినా కూడా మంత్రి తన అసహనం వీడలేదు.



ఆట



# టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ బోణీ

## యుఎఇ జట్టుపై మూడు వికెట్ల తేడాతో విక్టరీ

**గీలాంగ్(ఆస్ట్రేలియా):** టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ జట్టు బోణీ కొట్టింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌ప్రతిభ చూపించిన నెదర్లాండ్స్ 3 వికెట్ల తేడాతో విజయం అందుకుంది. దాంతో గ్రూప్ ఎలో రెండు పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌కంటే ముందుగ్రూప్ ఎలో జరిగినమ్యాచ్‌లో శ్రీలంకపై 55 పరుగుల తేడాతోగెలిచిన నమీబియా పట్టికలో టాప్‌లో ఉంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన యుఎఇ టీమ్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 111 పరుగులుచేసింది. టీమ్‌లో ఓపెనర్ మహ్మద్ వసీమ్ 41 పరుగులుచేసాడు. 47 బంతుల్లో ఒకఫోరు, రెండుసిక్సులు సాధించాడు. కెప్టెన్ రిజ్వాన్ ఒకే పరుగుతో నిరాసపరిచాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో బాడ్‌డీలీడే మూడు వికెట్లు తీయగా పరీద్‌రెండు, టిమ్, వాన్‌డెర్ చెరోవికెట్‌తీసారు. 112 పరుగుల లక్ష్యఛేదనలో నెదర్లాండ్స్ వరుసగా వికెట్లు నష్టపోకుండా జాగ్రత్తపడింది. ఏ బ్యాటర్‌కూడా మెరుగైన స్కోరుమాత్రం చేయలేకోయారు. ఓపెనర్ మాక్స్ డౌడ్ 23 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు.

కెప్టెన్ ఎడ్వర్డ్ 16 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. చివరివరకూ క్రీజులో నిలిచి తెలివిగా మ్యాచ్‌ని ఒక బంతి మిగిలి ఉండగానే 112/7తో ముగించాడు. మ్యాచ్‌లో నెదర్లాండ్స్ విజయానికి చివరి ఆరు బంతుల్లో ఆరుపరుగులు అవసరం అయ్యాయి. ఈదశలో చివరి ఓవర్‌వేసిన పరీద్ తొలిమూడు బంతుల్లో మూడు పరుగులే ఇచ్చాడు. దాంతో మ్యాచ్ ఆసక్తిగా మారింది. కానీ నాలుగోబంతికి డుబల్‌తీసిన ఎడ్వర్డ్ స్కోరుని సమంచేసి ఐదోబంతికి మ్యాచ్‌ని సింగిల్‌తోముగించాడు.

## ఐసిసి గుడ్‌న్యూస్... కరోనా పాజిటివ్‌రోగులు కూడా ఆడొచ్చు!

**పెర్త్:** టి20 ప్రపంచకప్ 2022 టోర్నీలో ఆట నిబంధనలను ఐసిసి మార్చింది. మరో నిబంధనను కూడా సవరించింది. టోర్నీ ఆడే సమయంలో ప్లేయర్‌కి కరోనాసోకినా ఆతడిని తుదిజట్టులో ఆడించవచ్చుని వెల్లడించింది. ఇప్పటివరకూ కరోనా పాజిటివ్ ప్లేయర్లను మ్యాచ్‌ల్లో ఆడించడంలేదు. పాజిటివ్ ఉన్న ప్లేయర్‌ణి ఐసొలేషన్‌లో ఉంచడంతోపాటు ఆతనితో పూర్తిపరిచయంలో ఉన్న వారినికూడా క్వారంటైన్‌లో ఉంచేలా కఠినమైన నిబంధనలను అమలుచేసింది. కానీ ఈ నిబంధన కారణంగా కొన్ని జట్లు ఇబ్బందులుపడ్డాయి. మరి కొన్ని టీమ్‌ప్రధాన ఆటగాళ్లులేకుండానే మ్యాచ్‌లు ఆడాల్సిన పరిస్థితి తలెత్తింది. అయితే టి20 ప్రపంచకప్ 2022లోమాత్రం కరోనా పాజిటివ్‌గా తేలిన ప్లేయర్‌కూడా మ్యాచ్‌లో ఆడవచ్చని ఐసిసి ప్రకటించింది. కరోనాసోకిన ప్లేయర్‌ణు టీమ్ డాక్టర్ అనుమతిస్తే మ్యాచ్‌లో ఆడించవచ్చని ఐసిసి స్పష్టంచేసింది. అయితే ప్లేయర్ ఐసొలేషన్‌లో ఉంటానని అడగకుండా ఉండాలని షరతులుపెట్టింది. ప్లేయర్ నీరసంగా ఉండి మ్యాచ్‌లో ఆడటం సురక్షితం కాదని టీమ్ డాక్టర్ భావిస్తే రిజర్వు ప్లేయర్‌నుంచి ఆతనిస్థానంలోమరోప్లేయర్‌ని టీమ్ ఆడించుకోవచ్చునికూడాఐసిసి స్పష్టంచేసింది.

# శ్రీలంకపై నమీబియా విజయం

## 55 పరుగుల తేడాతో లంకజట్టు ఓటమి

**గీలాంగ్(ఆస్ట్రేలియా'):** టి20 ప్రపంచకప్ క్వాలిఫయర్‌రౌండ్ తొలిమ్యాచ్‌లోనే సంచలన ఫలితం వచ్చింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పసికూన నమీబియా 55 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచిన ఎలంక బౌలింగ్ ఎంచుకోగా నమీబియా 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 163 పరుగులుచేసింది. నమీబియా బ్యాటర్లలో జెఎన్ ఫ్రైలింక్ 28 బంతుల్లో 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

చివరిలో జెజెస్మిత్ 16 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది.పవర్‌ప్లేలో 21 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన శ్రీలంక కోలుకోలేకపోయింది. రాజపక్స 20, కెప్టెన్ ఎండి షనక 29 ఆదుకునే యత్నాలుచేసారు. వారిద్దరూ ఔట్ అయ్యాక మిగిలిన బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. దీనితో ఎలంక 19 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది.శ్రీలంక బ్యాటర్లలో రాజపక్స, షనకతోపాటు 11 నంబరు బ్యాట్స్‌మాన్ తీక్షణ 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. వీరుమాత్రమే రెండంకెల స్కోరుచేసారు. నమీబియా బౌలర్లలో వైజ్, స్కాల్జెజ్, షికోంగో, ఫ్రైలింగ్ తలో రెండు వికెట్లు తీసారు. స్మిత్ ఒక వికెట్ తీసాడు. ఆసియాకప్‌లో విజేతగా నిలిచిన ఎలంక వరల్డ్‌కప్ క్వాలిఫయర్‌రౌండ్‌లోపసికూన జట్టుపై ఓటమి ఆశ్చర్యం కలిగించింది. అద్భుత ప్రదర్శనతో శ్రీలంకను ఓడించిన నమీబియా ఆటగాళ్లను క్రికెట్ రంగం ప్రశంసిస్తోంది.





## టి20 వ్యాఖ్యాతల్లో ముగ్గురుభారతీయులు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ సిరీస్‌కు క్రికెట్ వ్యాఖ్యాతల జాబితాను ఐసిసి వెల్లడించింది. ఆజాబితాలోముగ్గురుభారతీయులకు చోటు దక్కింది. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి,మాజీ సారథి సునీల్ గవాస్కర్, హర్షాభోగ్లేను వ్యాఖ్యాతలుగా ఐసిసి ఎంపిక చేసింది. అయితే వివాదాస్పద వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్‌కు చోటురాలేదు. మొత్తంగా వివిధ దేశాలనుంచి 29 మందికిచోటు లభించింది. ఈసారి ముగ్గురు మహిళా వ్యాఖ్యాతలను ఎంపికచేసింది. ఇంగ్లండ్‌కు చెందిన ఇషాగుహ, మెల్‌జోన్స్, నథాలి జర్మానోస్ ప్రపంచకప్‌లో వమిళా వ్యాఖ్యాతలుగా ఉంటారు. ప్రపంచకప్ వ్యాఖ్యాతలప్యానెల్‌లో భారత్ ప్రతినిధులతోపాటున్యూజిలాండ్‌కు చెందిన డానీ మారిసన్, సైమన్‌డౌల్, వెస్టిండీస్‌కు చెందిన ఇయాన్‌బిషప్, ఇంగ్లండ్‌కు చెందిన నాసిర్ హుస్సేన్‌లు వ్యాఖ్యానం సెంటర్‌ఆఫ్‌ది అట్రాక్షన్ అవుతుందని అంచనా. మొత్తం ఎంపికయిన ప్రతినిదులనుచూస్తే ఆసీస్‌నుంచి ఆడమ్‌గిల్‌క్రిస్ట్, బంగ్లదేశ్‌నుంచి అథర్ ఆలీఖాన్, పాక్‌నుంచి బాజిద్‌ఖాన్, నమీబియానుంచి బ్రియాన్‌ముర్గత్రయోడ్, వెస్టిండీస్‌నుంచి కార్లోత్‌బ్రాత్‌వైట్, సౌతాఫ్రికానుంచి డేల్‌స్టెయిన్, కివీస్‌నుంచి డానీ మారిసన్, ఆసీస్‌నుంచే డిర్క్ నానెస్, ఇంగ్లండ్ నుంచి ఇయాన్‌మోర్గాన్, వెస్టిండీస్‌నుంచి ఇయాన్‌బిషఫ్, కివీస్ ఇయాన్‌స్మిత్, ఇంగ్లండ్‌ణుంచి ఇషాగుహ్, ఆసీస్ మాజీ మార్క్ హోవర్డ్, మెల్‌జోన్స్, ఇంగ్లండ్‌నుంచి మైఖేల్ అథర్టన్, ఆసీస్ నుంచి మైకేల్ క్లార్క్, ఇంగ్లండ్ నాసిర్ హుస్సేన్, గ్రీస్‌నుంచి నథాలి జర్మానోస్, ఇంగ్లండ్‌నుంచి నీల్‌ఓబ్రెయిన్, జింబాబ్వేనుంచి పోమి ఎంబాంగ్వా, స్కాట్లాండ్‌నుంచి ప్రెస్టన్ మోమ్సేన్, శ్రీలంకనుంచి రసెల్ ఆర్నాల్డ్, వెస్టిండీస్‌నుంచి సామ్యూల్‌బద్రి, ఆసీస్ షేన్ వాట్సన్, దక్షిణాఫ్రికానుంచి షాన్ పొలాక్, న్యూజిలాండ్‌నుంచి సైమన్‌డౌల్, ఇండియానుంచి ¿సునీల్ గవాస్కర్‌లు ఎంపికయ్యారు.

## క్యాబ్ అధ్యక్షపదవి ఎన్నికల్లోకి గంగూలీ



**కోల్‌కత్తా:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటున్న సౌరభ్‌గంగూలీ కొత్తపదవిలోకి వస్తున్నాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్(క్యాబ్)అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్నాడు. 2015:19 సంవత్సరాల్లో నాలుగేళ్లపాటు క్యాబ్ అధ్యక్షుడిగా పనిచేసిన దాదా తిరిగి తన పాతబాధ్యతలను అందుకోనున్నాడు. తాను క్యాబ్ ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు గంగూలీ స్వయంగా వెల్లడించాడు. ఈనెల 22న నామినేషన్ దాఖలుచేయాలని భావిస్తున్నట్లు తెలిపాడు. తాను ఐదేళ్లుగా క్యాబ్‌లో ఉన్నానని లోధా నిబంధనల ప్రకారం మరోనాలుగేళ్లపాటుకొనసాగే వీలుందని గంగూలీ తెలిపాడు. క్యాబ్ అధ్యక్షపదవికోసం అభిషేక్ దాల్మియా స్థానంలో గంగూలీ అన్నయ్య స్నేహాశీష్ పోటీచేస్తాడనుకున్నారు. ఇపుడునేరుగా దాదాయే బరిలోకి దిగుతుండటంతో సమీకరణలు మారతున్నాయి. ఈనెల 20న తన ప్యానెల్‌ను ఖరారుచేస్తానని గంగూలీ చెప్పాడు. 2019లో బ్రిజేష్ పటేల్ బిసిసిఐ అధ్యక్షుడు అవుతాడని భావించగా చివరినిమిషంలో గంగూలీని ఆ పదవి వరించింది. ఈనెల 20న ఐసిసి ఛైర్మన్‌పదవికి నామినేషన్ దాఖలుచేయాల్సి ఉంది. కానీ బిసిసిఐకి రెండోసారి కావాలని దాదా భావించినా బోర్డు సభ్యులు దాదా పనితీరుపై అసంతృప్తిప్రకటించడంతో చేజారిపోయింది. ఐసిసి ఛైర్మన్‌పదవికి గంగూలీ పోటీ అనేది చెప్పలేమనిబోర్డు సభ్యులే చెపుతున్నారు. క్యాబ్‌ప్రతినిధిగా బోర్డు సమావేశాల్లో దాదాపాల్గొనే ఛాన్స్ ఉంది. అక్టోబరు 18న ముంబైలో బిసిసిఐ ఎజిఎం సమావేశం తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోర్డుసభ్యులనుంచే అభిప్రాయసేకరణ ఉంటున్నందున ముందు క్యాబ్‌లో నెగ్గితే బిసిసిఐ బోర్డులో సభ్యత్వం వస్తుంది. మళ్లీ చక్రం తిప్పేందుకు ఛాన్స్ ఉంటుందన్న భావనతోనే గంగూలీ క్యాబ్ అధ్యక్షపదవికి పోటీచేస్తున్నట్లు సమాచారం.

## డిసెంబరు 16న ఐపిఎల్‌మినీ వేలం

**బెంగళూరు:** ఐపిఎల్ 2023 మినీ వేలానికిముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. గతసీజన్ వేలం జరిగిన బెంగళూరులోనే ఈసారి కూడా వేలాన్ని నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌ను మార్చి చివరివారంలోప్రారంభించేందుకు భావిస్తు న్న బిసిసిఐ డిసెంబరు16న మినివేలం నిర్వహించాలనినిర్ణయించింది. వార్షిక సర్వప్రతిని ధిసభలో మినీ వేలం తేదీని ఖరారుచేయడంతోపాటుఫ్రాంచైజీల పర్సు వాల్యూనికూడా సవరించినట్లు సమాచారం. పర్స్ వాల్యూని 90 నుంచి 95 కోట్లకు పెంచింది. 18న జరిగే వార్షిక సమావేశంలో అధికారికంగా ప్రకటిస్తారు.

వచ్చే ఐపిఎల్‌సీజన్‌ను హోం అండ్ అవే పద్ధతిలో ఇంటా బయటా నిర్వహిస్తామని బిసిసిఐ చీఫ్ సౌరవ్‌గంగూలీ స్వయంగాప్రకటించాడు. అయితే ఇపుడుగంగూలీ దిగిపోతుండటంతో మ్యాచ్‌లు ఎప్పుడు ఎక్కడ ఎలా నిర్వహిస్తారన్నది మళ్లీ తేలాల్సి ఉంది. సిఎస్కేనుంచి రవీంద్రజడేజా, గుజరాత్‌నుంచి వుభ్‌మన్‌గిల్ బయటకు వస్తారన్న ప్రచారంజోరుగా ఉంది. అలాగే వచ్చే ఏడాది ఐపిఎల్‌కు పలువురు కొత్త విదేశీ స్టార్లుకూడా వస్తారని అంచనా. మినీ వేలం టి20 ప్రపంచకప్‌లోప్రదర్శన ఆధారంగా జరుగుతుందని ఫ్యాన్స్ అంచనాలుజోరందుకున్నాయి.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14